నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | జులై 20, 2024 | www.navatelangana.com

పొలంలో ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పొలంలో ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని పల్లెపాడు జరిగింది. స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ...పల్లెపాడు గ్రామానికి చెందిన మంటిపల్లి నరసింహ (50) ట్రాక్టర్ డ్రైవర్ శుక్రవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల సమయంలో పల్లెపాడు గ్రామానికి చెందిన పల్సాని నర్సిరెడ్డి యొక్క పొలంలో ట్రాక్టర్‌తో పొలంలో దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడగా బురద పొలంలో మట్టిపల్లి నరసింహ ఇరుక్కుపోయి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. మృతురాలి భార్య మట్టిపల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎస్. అంతిరెడ్డి తెలిపారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచిన వేణు

నవతెలంగాణ-నకిరేకల్



తమిళనాడు రాష్ట్రంలో జాతీయస్థాయిలో నిర్వహించిన తైక్వాండో కరాటే పోటీల్లో నకిరేకల్ పట్టణంలోని జాయ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పంతంగి వేణు కాంస్య పథకాన్ని సాధించాడు. జాతీయస్థాయిలో కాంస్య పథకాన్ని సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ కె. మమత, కళాశాల అధ్యాపక బృందం, యాజమాన్యం, తైక్వాండో కోచ్ రమేష్ అభినందించారు.

షరత్తులతో..
అర్హులైన పేద రైతులకు తీవ్ర నష్టం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నిడమనూరు

రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల అర్హులైన పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ వర్తింపజేయాలని మాజీ శాసనసభ్యులు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిడమనూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధరణిలో లోపాల వల్ల రైతులకు పాసు పుస్తకాలు అందలేదని ఇది ప్రభుత్వ లోపం అని దీని కారణంగా రుణమాఫీ వర్తింప చేయకపోవడం రైతుకు నష్టమేనని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా వ్యవసాయం కోసం రైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. అనేకమంది సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకుల వద్ద అప్పులు తెచ్చారన్నారు. పేద రైతులు కౌలు రైతులు బంగారం తాకట్టుపెట్టి బ్యాంకుల వద్ద పంట రుణాలు తెచ్చారన్నారు. వారిని ప్రభుత్వం రైతులుగా గుర్తించడం లేదా అని ప్రశ్నించారు. బ్యాంకు రుణాలు రీ షెడ్యూల్ చేసిన వారికి జేఎల్‌జీ కౌలు రైతు మిత్ర గ్రూపుల ద్వారా, ఇతర అవకాశాలను బట్టి రైతులు వ్యవసాయం కోసం అప్పులు తెచ్చారన్నారు. రెండు లక్షల పైన ఉన్న బాకీలు ముందుగా చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందనడం సరి కాదన్నారు. ప్రభుత్వం చేయాల్సింది చేయాలని, మిగతాది బ్యాంకులు రైతులు మధ్య అవగాహనతో వెసులుబాటును కల్పించుకొని తీర్చే ప్రయత్నం చేస్తారు తప్ప ఇలాంటి షరతులు సరైన నిర్ణయం కాదన్నారు. కుటుంబంలో ఒకరికి రుణమాఫీ వర్తిస్తుందంటే మిగతావారు రైతులు కాకుండా పోతారా.. పట్టాదారు పాసుబుక్ ఉన్న రైతులందరికీ వర్తింపజేయాలని కోరారు. వ్యవసాయం కోసం తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో రుణమాఫీ చేస్తేనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కాబట్టి రైతు భరోసా డబ్బులు కూడా రైతుల అకౌంట్లో వేసి పెట్టుబడులకు సాయపడాలన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి నిపుణులతో సంప్రదించి సరైన వ్యవసాయ ప్రణాళికను రూపొందించి సమగ్రంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- ముందస్తు అనుమతి లేకుండా
- విధులకు గైర్హాజరైన సీనర్ అసిస్టెంట్ సస్పెన్షన్



నవతెలంగాణ-హాలియా

విద్య, వైద్య రంగాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, విధుల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహించినట్టయితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి హెచ్చరించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనందుకుగాను హాలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సీనియర్ అసిస్టెంట్ ఎస్.సురేందర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం హాలియా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు, వార్డు ,ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్ ను విధుల నుండి సస్పెండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారితో పాటు ఉప ఆరోగ్య కేంద్రాల ఇన్‌చార్జిలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలకు ప్రతిరోజు వస్తున్న ఔట్ పేషెంట్ల వివరాలు, గర్భిణుల నమోదు, ప్రసవాలు, మాత, శిశు సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు ,తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు వచ్చేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. గ్రామస్థాయిలో మంచి వైద్యం అందించినట్లయితే ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా ఉండిపోతారని అన్నారు. ఆశ, ఏఎన్ఎంలు గ్రామస్థాయిలో బాగా పనిచేయాలని, ప్రతి గ్రామాన్ని తిరగాలని, అక్కడ శానిటేషన్, తాగునీటి పరిస్థితులు గమనించాలని, ప్రతి గ్రామంలో అంగన్వాడి ద్వారా గర్భిణులు, బాలింతలు,చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఐరన్ మాత్రలను పరిశీలించాలన్నారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనంతరం కలెక్టర్ హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆరవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషును చదివించారు. అందరికీ రెండు జతల యూనిఫామ్ వచ్చాయా? పాఠ్య పుస్తకాలు ఇచ్చారా అని అడిగారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని? గుడ్లు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. పిల్లలు బాగా చదువుకోవాలని సమాజంలో మంచి స్థానానికి రావాలని, ఇందుకు చదువు ఒక్కటే ఆయుధమని అన్నారు. తర్వాత ఆయన పదవ తరగతి గదిలోకి వెళ్లి పదవ తరగతి విద్యార్థులతో ఫిజిక్స్, ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించి అర్థాలను చెప్పమని అడిగారు. పదవ తరగతి తర్వాత ప్రత్యేకించి ఒకే అంశంపై దృష్టి సారించాల్సి ఉంటుందన్నారు. ఉత్తీర్ణత మాత్రమే సరిపోదని, విషయంతో పాటు నేర్చుకొని ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ సంవత్సరం జిల్లాలో పదవ తరగతి పరీక్షలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తామని, విద్యార్థులు కష్టపడి చదివి 10 కి 10 పాయింట్లు సాధించాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం షెడ్డును ,అలాగే భోజనాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం షెడ్‌ను తాగునీరు సరఫరా చేసే కులాయిల వద్దకు మార్చాలని, అదేవిధంగా కొత్త కిచెన్ షెడ్డు కట్టించేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా యూనిఫాంలో రావాలని, క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ, జెడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జ్ హెడ్ మాస్టర్ శైలజ, తదితరులు ఉన్నారు.

క్లారిటీ లేని రుణమాఫీ

- అధికారులు జాబితాను వెల్లడించాలి
- లబ్ధిదారులను కుందించే కుట్ర



- జెడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు రుణమాఫీ పై ఎక్కడ క్లారిటీ లేదని, అధికారులు మాఫీ చేసే అందరి లిస్ట్ బయటపెట్టాలని నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆరోపించారు. ఎంతోమంది కి ఎగ్గొట్టారని, అర్హత ఏ నిబంధనల మేరకు నిర్ణయించారని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మీరు సంబరాలు చేస్తున్నారు. కానీ రైతు లు అయోమయంలో వున్నారన్నారు. ఈ విషయంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో రూ. 945 కోట్లు రుణమాఫీ చేశారని, కేసీఆర్ ఉమ్మడి జిల్లాలో 10 44 కోట్లు మాఫీ చేశారని, మరి 'మీరు ఎందుకు తక్కువ చేశారు' అని ప్రశ్నించారు. లబ్ధిదారులను కుందించే కుట్ర చేశారని, రైతులను మభ్య పెడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీతో సభ పెడతాం అంటున్నారని, దానికంటే ముందు అందరికి రుణాలు మాఫీ చేయాలని, రైతు బంధు డబ్బుల ఇచ్చి, ఆ తర్వాత సభ పెట్టాలని హితవు పలికారు. అడుగడుగునా ఆంక్షలు పెడుతున్నారని, హరీష్ రావుని రాజీనామా చేయమని అడి గే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని, హరీష్ రావు ఆగష్టు లోపు రుణమాఫీతో పాటు ఎన్నికల సమయంలో 6 గ్యారంటీ పథకాలు నెర వేర్చాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. 'ఒక వేల మీరు నెరవెరిస్తే నేను నా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి మేధావుల చేతి కిస్తా, నీవు హామీలు నెరవేర్చకపోతే నీ ముఖ్యమంత్రి పదవికి, శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి మేధావుల చేతికి ఇవ్వు' అని సవాల్ విసిరారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ అమలు చేసి హరీష్ రావుని రాజీనామా చేయమనడం విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మీకుచిత్తశుద్ధి ఉంటే మీరు అందరికి 100 శాతం రుణమాఫీ చేయాలి. రాజీనామాలు మాకు కొత్త కాదు. ఎన్నో హామీలు ఇచ్చి పచ్చి మోసం చేశారు. దుర్మార్గపు పాలన మీది, నిరుద్యోగులను వాడుకొని వదిలేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మందడి సైది రెడ్డి, ఐసీడీఎస్ మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు నిరంజన్ వలి, బక్క పిచ్చయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రీ, రంజిత్, మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు బొనగిరి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం..
రుణమాఫీ చేస్తున్నాం

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-చింతపల్లి

ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారమే రైతు రుణమాఫీ చేస్తున్నామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.రైతు రుణమాఫీ ఓ చారిత్రాత్మకం, రైతు బంధువు ఎవరో ఇప్పటికే ప్రజానీకానికి తెలిసిందని, రైతు బాంధవుడు అని గొప్పలు చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం ఎటు వెళ్లిందని ఒక్కసారి ఆలోచించాలని కోరారు. మే 22న జరిగిన వరంగల్ మహాసభలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకొచ్చి అధికారం చేపట్టారన్నారు. ఈ సందర్భంగా ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం హర్షించదగ్గ విషయమన్నారు. దేశ చరిత్రలోనే 31 వేల కోట్ల రూపాయలు బ్యాంకులు రుణమాఫీ చేసిందని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీడీవో ఆవరణంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మండలాధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండూరి పవన్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, గుండ్లపల్లి నరసింహ్మారెడ్డి, మాస భాస్కర్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్లు గౌని జంగయ్య గౌడ్,కురుమేటి బజారు, రాటకొండ ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- ఒకటి నుంచి నియోజకవర్గంలో ప్లాస్టింగ్ నిషేధం
- ఆగస్టు 15 ఘనంగా జెండా పండుగ
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజవర్గంలో కాలుష్యాన్ని నివారించేందుకు వన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలలో సుమారు లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. యాదాద్రి థర్మల్ ప్రాజెక్టులో 50 వేల మొక్కలు నాటాలని సూచించారు. మిర్యాలగూడలో రైస్ ఇండస్ట్రీ ఎక్కువగా ఉండడం వల్ల రైస్ మిల్ ఆవరణలో ప్రతి రైస్ మిల్లులో 200 నుంచి 250 మొక్కలు నాటాలని మొత్తంగా 25 వేల మొక్కలు నాటాలని సూచించారు. నాటిన మొక్కలకు మున్సిపల్ అధికారులు జియో ట్యాగ్ పెట్టుతారని చెప్పారు దానివలన ఎండిపోయిన చనిపోయిన మొక్కలను గుర్తించి వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటుతారని తెలిపారు . వాటిని పూర్తిగా సంరక్షించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను కూడా విధిగా ప్రతి కార్యాలయంలో 25 మొక్కలు నాటాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా తీర్చిదిద్దేందుకు ఆగస్టు ఒకటి నుండి సంపూర్ణ ప్లాస్టిక్ వాడకన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. ఒకటో తేదీ లోపు ప్లాస్టిక్ దుకాణదారులు ఉన్న సరుకులను విక్రయించుకోవాలని కొత్తగా స్టాక్ తెచ్చుకోవద్దని సూచించారు. ఆగస్టు 1 నుండి 15 వరకు మున్సిపల్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించి ప్లాస్టిక్ వస్తువులను స్వాధీన పరుచుకుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పట్టణ పరిసరాలలో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆగస్టు 15న ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్లో ఘనంగా జెండా పండుగ నిర్వహిస్తామని తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ చౌదరి, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ మాశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



దేవరకొండ

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేశ్, శంకర్

నవతెలంగాణ -దేవరకొండ

ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు బుక్స్ బట్టలు, దుప్పట్లుతో పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శ్రీరాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా నేటి వరకు నోట్ పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల కపట ప్రేమ చూపిస్తుందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను విద్యార్థులు తాటికమ్మలపై రాయలనా అని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంక్షేమ హాస్టల్స్ లో సుమారు 10200 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. తక్షణమే నల్లగొండ కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అన్ని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సంక్షేమ హాస్టల్ విద్యార్థులను పట్టించుకోకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్ ,బుడిగ వెంకటేష్,ఆడెపు సిద్ధు, చరణ్, ఇద్దిరాములు, సాయి, మనోజ్, రోహిత్,అనూష,మంజుల, ఉమా, శైలజ, హరిణి రమాదేవి, రేఖశ్రీ పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, యూనిఫామ్, దుప్పట్లను వెంటనే అందివ్వాలని, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ కుంచం కావ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్డీఓ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు నోట్ పుస్తకాలు, యూనిఫామ్, దుప్పట్లు ఇవ్వకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. హాస్టల్లో శానిటేషన్, విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు చేయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నల్లగొండ డివిజన్ నాయకులు హర్షవర్ధన్, యశ్వంత్, అజయ్, కుమార్, పావని, మౌనిక, నిశ్వంత్‌పాల్గొన్నారు.



నల్లగొండకలెక్టరేట్

నకిరేకల్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్ మాట్లాడుతూ వసతి గృహాలలో ఉండి విద్యనభ్యసిస్తున్న నిరుపేద కుటుంబ విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా నేటికీ నోటు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ జమీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కమిటీ సభ్యులు యనమల్ల ప్రవీణ్ కుమార్, ప్రతినిధులు సంపంగి నవీన్, వినయ్, సందీప్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్



నాంపల్లి

నాంపల్లి : ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, బట్టలు దుప్పట్లు అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా ఉన్నతాధికారులు ,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కమిటీ రాజశేఖర్, యువరాజ్,అభినవ్, విజయ్,నాని తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిసాగర్



మిర్యాలగూడ

తిరుమలగిరి సాగర్ : గత ప్రభుత్వ నుండి పెండింగ్లో ఉన్న బకాయాలను, మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులతో ధర్నా నిర్వహించి డిప్యూటీ తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలభవనం మూడు సంవత్సరాలైన పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ బాలుర వసతిగృహానికి సొంత భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లపు బ్రహ్మం, కాష్మోళ్ల శివ, పసుపులేటి నితిన్, మోహన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు బట్టలు దుప్పట్లు అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పట్ల శ్రద్ధ పెట్టి అన్ని హాస్టళ్లకు శానిటైజర్, దోమల బెడద నివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ,మిర్యాలగూడ డివిజన్ నాయకులు మనీ నాయక్ గణేష్ ,అరుణ్, సిపాయి రవి ,నుమాన్ హరి ,తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుని దర్శించుకున్న పాండిచ్చేరి హోంమంత్రి



నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహా ఆలయంలో శుక్రవారం పాండిచ్చేరి హోం శాఖ మంత్రి ఏ.నమశివాయన్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వారు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు చేసి శేష వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావ్, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, ఎస్సై రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

- మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం, తరగతి గదుల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో సౌకర్యాలను, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంటశాలను సందర్శించి అక్కడున్న పరిస్థితులను వంట కార్మికులతో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ వలలో మత్స్యశాఖ అధికారి

- గతంలో రెండు సార్లు పట్టుబడ్డా మారని వైనం
- రూ.25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి
- నేడు జిల్లా నుండి బదిలీ ఇంతలోనే ఏసీబీ ట్రాప్
- ఉదయం నుంచి అధికారి ఇంట్లో సోదాలు
- ఏసీబీ వలలో జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్‌సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో అవినీతి నివేదిక శాఖ అధికారులకు మత్స్యశాఖ అధికారి రూ.25 వేలు లంచం తీసుకుంటూ సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ అధికారి (డిఎఫ్ఓ) రూపేందర్ సింగ్ శుక్రవారం బాధితుల వద్ద నుండి లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడని ఏసీబీ నల్లగొండ డీఎస్పి జగదీష్ చందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆయన ఇంట్లో పట్టణానికి చెందిన సొసైటీ సభ్యుల నుండి డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూపేందర్ సింగ్ పై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి.కాగా ఈ అధికారి ఏసీబీకి పట్టుబడటం ఇది రెండోసారి కావడం విశేషం.సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల చెరువులలో చేపలు పట్టుకొనుటకు సొసైటీ కి అనుమతి ఇవ్వాల్సిందిగా సొసైటీ సభ్యులు జిల్లా మత్స్యశాఖ అధికారికి దరఖాస్తు పెట్టుకున్నారు. ఫిషింగ్‌కి అనుమతి ఇవ్వకుండా రూపేందర్ సింగ్ గత కొన్ని రోజులుగా సొసైటీ సభ్యులను తిప్పుతున్నాడు. 25000 లంచం ఇస్తేనే ఫిషింగ్ ఆర్డర్‌ని ఇస్తానంటూ చెప్పటంతో సొసైటీ సభ్యులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు ఉదయం 25 వేలు రూపాయలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని రిమాండ్ కి తరలించారు. అయితే 2016లో రూపేందర్ సింగ్ నిజాంబాద్ జిల్లాలో పనిచేసిన సమయంలో 5000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కేసు కూడా ఉన్నది. గత రెండు సంవత్సరాలుగా సూర్యపేట జిల్లాలో పనిచేస్తున్న ఇతనిపై పలు అవినీతి ఆరోపణలు మెండుగా ఉన్నాయని అధికారి తెలిపారు.

మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక



నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం ప్రగతిశీల మహిళా సంఘం పౌ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీవో కరుణకి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పౌ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు అనేక రకమైనటువంటి హామీలు ఇచ్చి ఈరోజు వరకు అందులో కొన్నింటినీ నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు తక్షణమే మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని అన్నారు. మహిళలకు 500 గ్యాస్‌తో పాటు 200 యూనిట్ల విద్యుత్తు ఉచిత బస్సు కల్పించారు. కానీ ఈరోజు వరకు కళ్యాణ లక్ష్మి ఒంటరి మహిళలకు 2,500 ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఒంటరి మహిళలకు రూ.2500 ఇయ్యకపోవడం వల్ల ఏ బతుకుదెరువుకు లేని వాళ్ళకు ఏ ఆధారం లేకుండా ఉండి జీవనం గడపడం ఇబ్బందిగా మారింది అదేవిధంగా పేదవాళ్ల ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తే కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారము ఇస్తానని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసింది. ప్రభుత్వం వచ్చి ఏడు నెలలైనా ఆ హామీలను నెరవేర్చకపోవడం వల్ల పేద కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యుద్ధప్రాతిపదికన ఒంటరి మహిళలకు 2500 అదేవిధంగా కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం అందించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ హుజూర్నగర్ కోదాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి ,పావని, శ్యామల, దుర్గ, అలివేలు, నాగమణి పాల్గొన్నారు.



ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

శుక్రవారం డీఎస్సీ నోటిఫికేషన్ వాయిదా వేయాలని సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరిన బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు పసునూరి తిరుమలేష్ గౌడ్ ఆత్మకూరు ఎస్ మండల టీఆర్ఎస్వి అధ్యక్షుడు వల్లోజు ప్రశాంత్‌ను ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీసు స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ గౌడ్ ప్రశాంత్ మాట్లాడుతూ నిరుద్యోగులను వంచించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్‌కు త్వరలోనే నిరుద్యోగులు తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు.

అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

- సకాలంలో పనులు పూర్తి చేయాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నీటిపారుదల పురపాలక శాఖ అధికారులతో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పారదర్శకంగా ఉండాలి సకాలంలో వారికి అప్పగించిన పనులను పూర్తి చేయాలన్నారు ఆగస్టు నెల చివరికి ఎస్ఎస్పి కెనాల్ లైనింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు నియోజకవర్గంలో కొత్తగా ప్రతిపాదించిన నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల మ్యాపులను పరిశీలించారు కోదాడ హుజూర్ నగర్ రెండు నియోజకవర్గాలలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు లిఫ్టు మరియు కాలువ లైనింగ్ పనులను సకాలంలో పూర్తి చేసి నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా చూడాలన్నారు పురపాలక సంఘం పరిధిలో విష జ్వరాలు ప్రభలుతున్నందున మునిసిపాలిటీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు పారిశుద్ధ్య పనులు లోపించకుండా చర్యలు చేపట్టాలన్నారు మునిసిపాలిటీలు టాక్స్ కలెక్షన్ను వేగవంతం చేయాలన్నారు. టియుఎఫ్ఐడివి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎస్ఎస్పి కాలువ లైనింగ్ పనులను పరిశీలించారు సమావేశంలోఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పనుల దరఖాస్తులను పరిశీలించారు దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలన్నారు అంతకుముందు ఆర్డీవో కార్యాలయం సందర్శించి సిబ్బంది సమయపాలన పాటించాలన్నరు సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు ఇరిగేషన్ ఎస్ ఈ నరసింహారావు తహసిల్దార్ నాగార్జున రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో గిరిధర్ డి ఈ లు రవికాంత్ బిక్షం రఘుస్వామి అమరేందర్ డిపిఓ శివ ఏ ఈమీరా పాల్గొన్నారు.

పెన్షన్లను తక్షణమే అమలు చేయాలి

- సీపీఐ(ఎం) నాయకులు జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

వృద్ధాప్య, వితంతు పెన్షన్లను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ గత ఏడున్నర సంవత్సరముల నుండి పింఛన్లు ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. పెన్షనర్లు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగి నిరాశకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేస్తే ప్రజలు గమనించి తగిన గుణపాఠం చెప్పి ఆ ప్రభుత్వాన్ని పంపించడం జరిగిందన్నారు. కానీ కొత్త ప్రభుత్వం ఏర్పడి ఇప్పటివరకు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు, ఇళ్ళ స్థలాలు ఇప్పిస్తామని మోసపూరితమైన వాగ్దానంతో అధికారంలోకి వస్తున్నాయి తప్ప ప్రజల సమస్యలు మాత్రం మారటం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అందుకనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం తక్షణమే అమలు చేయాలని, అమలు చేయకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో గత ప్రభుత్వానికే పట్టిన గతి ప్రస్తుత ప్రభుత్వానికి పట్టక తప్పదని హెచ్చరించారు.



కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మఠంపల్లి

మండల వ్యాప్తంగా 30 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం తహసీల్దార్ మంగ రాథోడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రూ.33 లక్షల 3వేల 480 విలువైన చెక్కులను 30 మందికి మంజూరుకాగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బాలరాజు, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

వీధి దీపాల ఏర్పాటు.. తొలగిన చీకట్లు



నవతెలంగాణ-నేరేడుచర్ల

సంవత్సరాల తరబడి ఆ మార్గంలో విద్యుత్ దీపాలు లేవు. నేడు ఆ మార్గంలో విద్యుత్ దీపాల వెలుగులతో చీకట్లు తొలగిపోయాయి. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్ల నుండి శాంతి నగర్‌కు వెళ్లే దారిలో గతంలో కరెంటు స్తంభాలు వీధి దీపాలు లేక రాత్రి సమయంలో పాత నేరేడుచర్ల నుండిశాంతి నగర్‌కు వెళ్లాలంటే గ్రామ ప్రజలు భయాందోళనకు లోనయ్యేవారు. నేడు మున్సిపాలిటీ పరిధిలో కరెంటు స్తంభాలు వేసి విద్యుత్తు దీపాలు వెలిగించడంతో.. ఇరు గ్రామ ప్రజలు ఆనందంతో సంతోషం వెలిబుచ్చారు. ఈ విద్యుత్ దీపాలను గురువారం సాయంత్రం నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ వీధి దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అలక సరిత, 1వ వార్డు కౌన్సిలర్ కొనతం చిన్న వెంకటరెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, 2వ వార్డ్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య మాజీ ఎంపీపీ పోరేపల్లి శేఖర్ రావు మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మాజీ వార్డు నెంబర్లు కాసాని సైదులు, వాస శ్రీనయ్య, కట్ట వెంకటరెడ్డి, కొదమగుండ్ల నగేష్, నూకల వెంకట్ రెడ్డి, కొనతం రామ్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి బాటలో సుధా బ్యాంక్

- చైర్మెన్ మీలా మహదేవ్, యండి పెద్దిరెడ్డి గణేష్

నవతెలంగాణ-సూర్యాపేట

సుధా బ్యాంక్ అభివృద్ధి బాటలో పయనిస్తోందని చైర్మన్ మీలా మహదేవ్,యండి పెద్దిరెడ్డి గణేష్ లు తెలిపారు. శుక్రవారం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ లో జరిగిన సుధా బ్యాంక్ 25 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. వాటాదారుల, ఖాతాదారుల సేవకై నిరంతరం సుధా బ్యాంక్ అంకితమై పనిచేస్తుందన్నారు. బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ బ్యాంక్ వ్యవస్థాపన నుండి ఇప్పటివరకు ఎంతో నిబద్ధతతో నిర్వహణ ఎలా సాగుతుందో వివరించారు. బ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల మాట్లాడుతూ మహిళలు కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి సెల్ఫోన్ ద్వారా తమ ఖాతాల్ని తేలిగ్గా నిర్వహించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు భువనగిరి భాస్కర్, శంకర్లాల్, కక్కిరేణి చంద్రశేఖర్ ,ఏపూరి శ్రవణ్ కుమార్, మీలా సందీప్, వెంపటి వెంకటరమణ, వాటాదారులు గండూరి శంకర్, ఇరిగి కోటేశ్వరి, తోట శ్యాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అభివృద్ధిపై వాటాదారులకు మెరుగైన డివిడెంట్ ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు.



టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను మంజూరు చేయాలని, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, సిపిఎస్‌ని రద్దు చేయాలన్నారు. 317 జీఓ ద్వారా ఉత్పన్నమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీస్‌ని త్వరగా ప్రమోషన్స్ ఇవ్వాలని, పాఠశాలలో స్కావెంజర్స్‌ని నియమించాలని, వెంటనేపై సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, సీనియర్ నాయకులు నరసింహ రావు, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనయ్య యాదగిరి, అక్కయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

60 మంది విద్యార్థులకు ఒకటే మరుగుదొడ్డి

- ఉదయాన్నే గంటల తరబడి బారులు తీరాల్సిన దుస్థితి



నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఉన్న హాస్టల్‌లో విద్యార్థులు అవస్థలు వర్ణనాతీతం. హాస్టల్లో సుమారు 60 మంది విద్యార్థుల వరకు ఉన్నారు. హాస్టల్ ప్రయివేట్ భవనం 30 ఏండ్లు లీజు నెలకు 3వేలకు పైగా రెంటు కడుతున్నారు. హాస్టల్ భవనానికి ఒకేఒక మరుగుదొడ్డి ఒకేఒక టాయిలెట్ రూమ్ వున్నాయి. 60 మంది విద్యార్థులు ఉదయాన్నే కాలకృత్యాల కోసం మరుగుదొడ్డి వద్ద బారులు తీరాల్సిన దుస్థితి. కొంత మంది హాస్టల్ వెనుకాల ఓనర్‌కు సంబంధించిన బాత్రూంలను వాడుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో హాస్టల్ నిర్మాణానికి స్థలం వున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోని పరిస్థితి నెలకొన్నది. హాస్టల్లో మరుగుదొడ్ల సమస్య విపరీతంగా ఉండడం వలన అనేక మంది పిల్లలు ఇక్కడ ఉండడానికి చూపుతున్నారు. గతంలో 70 మందికి పైగా ఉండగా ప్రస్తుతం 60 మంది మాత్రమే ఉన్నారని సిబ్బంది తెలుపుతున్నారు. ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ హాస్టల్లను, పాఠశాలలను తనిఖీ చేసి వారు పడుతున్న ఇబ్బందులు సమస్యలను పరిష్కరించాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-కోదాడరూరల్

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వార్డెన్‌లు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి, ఆర్డీఓ సిహెచ్ సూర్య నారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణం లోని హుజూర్ నగర్ రోడ్డులో గల బాలుర ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. హాస్టల్ పరిసరాలు, విద్యార్థులు వుండే గదులు, డైనింగ్ హాల్, వంటగది స్టోర్ రూమ్ పరిశీలించారు. పరిసరాలు డైనింగ్ రూమ్, విద్యార్థుల గదుల్లో అపరిశుభ్రత గమనించి వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం హాస్టల్‌లో నేలపై కూర్చొని విద్యార్థులతో మాట్లాడారు. భోజనం మెనూ ప్రకారంగా వడ్డీసున్నారా అని విద్యార్థులను అడగ్గా విద్యార్థులు భోజనం సరిగా లేదని చెప్పారు. అనంతరం డైనింగ్ హాల్, స్టడీ రూమ్‌లు, భోజనం తదితర అంశాలపై సూచనలు చేసారు.మళ్ళీ తనిఖీ కి వచ్చే వరకు మెరుగు పరుచుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట డిటీ అనీల్ కుమార్,సిసి విక్రమ్, వార్డెన్ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఆదాయ పన్నుపై అవగాహన ఉండాలి



- ఆదాయ పన్ను అధికారి జీవీఆర్ ప్రకాష్ శర్మ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఆదాయ పన్నుపై చెల్లింపుదారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదాయ పన్ను అధికారి జీవీఆర్ ప్రకాష్ శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో హైద్రాబాద్ ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ 3 తేజావత్ వెంకన్న ఆదేశాల మేరకు డీటీవో రవికుమార్ అధ్యక్షతన ఆదాయపన్ను చెల్లింపుదారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడంలో తప్పులు, మినహాయింపులు, తగ్గింపులపై మాట్లాడుతూ ఆదాయపు పన్ను శాఖ చెల్లింపు దారులు దాఖలు చేసిన రిటర్న్‌ల యొక్క ఖచ్చితత్వాన్ని కూడా పర్యవేక్షిస్తుందన్నారు. తగ్గింపులు, మినహాయింపులు, క్లైంలు ఎక్కువ చూపుతూ తప్పుడు ఐటీ రిటర్న్ దాఖలు చేయడం ద్వారా రిఫండ్ కోసం క్లైం చేపడుతారన్నారు. అలాంటి చాలా మంది ఉద్యోగులు వారు పనిచేస్తున్న సంస్థల ఖాతాల విభాగం ద్వారా తీసివేయబడిన టీడీఎస్‌లో 75 నుంచి 90 శాతం వరకు రీఫండ్‌లను క్లైం చేశారన్నారు. తప్పుడు తగ్గింపులు క్లైం చేయడం ద్వారా ఆదాయం తక్కువ తప్పుగా నివేదించడం వల్ల కలిగే పరిణామాలు అదనపు పన్నుపై వడ్డీని, అదనపు పన్నులో 200 శాతం పెనాల్టి తీవ్రమైన కేసులో ప్రాసిక్యూషన్, జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. ఈ నెల 31 వరకు ఆదాయపు పన్నులను దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ బాబు రావు, చార్టెట్ అకౌంటెంట్‌లు, పలు కార్యాలయాల డీడీవోలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు కార్యదర్శులకు, ఎంపీఓలకు షోకాజ్ నోటీసులు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశానుసారం జిల్లా పంచాయతీ శాఖ అధికారి సురేష్ శుక్రవారం ముగ్గురు ఎంపీఓలు, నలుగురు గ్రామ కార్యదర్శులకు షోకాజు నోటీస్‌లను జారీ చేసారు. తమ మండల పరిధిలోని పంచాయతీలను సరియైన పర్యవేక్షణ చేయనందున మునగాల మండలం యంపిఓ భూపాల్ రెడ్డి, మట్టంపల్లి మండలం యంపిఓ ఆంజనేయులు, నడిగూడెం యంపిఓ దుర్గ ప్రసాద్‌లకి అలాగే గ్రామాలలో పారిశుధ్యం సరిగ్గా లేనందున హుజూర్నగర్ మండలం, వేపల సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిజ కుమారి, హుజూర్నగర్ మండలం, శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్, మునగాల మండలం తాడ్వాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ సతీష్, నడిగూడెం మండలం, తెల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ కుమారి (ఓపీఎస్)లకు జిల్లా కలెక్టర్ షోకాజు నోటీసులు జారీ చేయవలసిందిగా జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించటంతో 7 గురికి షోకాజ్ నోటీస్‌లు జారీ చేశారు.



డిప్లమా కోర్సుతో సత్వర ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

డిప్లమా కోర్సుతో త్వరగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని చైర్మెన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కళాశాల నుండి డిప్లమా పూర్తి చేసిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావులు మాట్లాడుతూ మహిళా సాధికారత కు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు.విద్యార్థులు ఇష్ట పడి చడవాలన్నారు. విద్యార్థినిలు వేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణా రావు, హెచ్ ఓడీలు రమేష్, నరేశ్ రెడ్డి, స్రవంతి, జనార్దన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి

నవతెలంగాణ-నూతనకల్

గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రగతి శీలా మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మొగ్గుల గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల మిషన్ భగీరథ ముందు నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ అధికారులు, ఏజెన్సీ సిబ్బంది వెంటనే స్పందించి ప్రతి నెల 5 లోపు వేతనాలు చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చంద్రయ్య ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, గంటా రామకృష్ణ,పగిండ్ల రాజు, లింగారెడ్డి, గురువయ్య మహేష్, కటకం సైదులు, అనాంతుల సంపత్, మరికంటి ప్రవీణ్, సత్యనారాయణ, కుశవలరెడ్డి, ఉదయ్, పి.రమేష్ పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

టీబీ వ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెచ్ఈఓ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని ఎన్ అన్నారం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, తెమడతో రక్తం పడటం, ఆకలి మందగించటం వంటి వారిని గుర్తించి టీబీ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. టీబీ రహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ పూజ, హెల్త్ అసిస్టెంట్ లు లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ హేమాబాయ్, మధు, ఆశాలు కవిత, సుజాత, రజిత, జ్యోతి, పార్వతమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-ఆలేరుటౌన్



దోమలు వ్యాప్తి చెందకుండా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సంబంధిత అధికారులను, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఆలేరు మండలంలోని శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు పాఠశాలలోని వసతులను పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. చదువులో వెనుక బడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు టి.జ్యోతి రాజును ఆదేశించారు.అనంతరం శుక్రవారం డ్రైడే కార్యక్రమం సందర్భంగా గ్రామంలో డ్రైడే పనులను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో కానీ, పాత్రలలో, తొట్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వప్న, పీఈటి గడసంతుల మధుసూదన్ పాల్గొన్నారు.

జూలైలో సదరం క్యాంపులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జులై నెలలో సదరం క్యాంపులకు సంబంధించి ఇదివరకు మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకున్న వారు జులై నెలలో నిర్వహించే సదరం క్యాంపులకు తప్పకుండా హాజరుకావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎంఎ కృష్ణన్ శుక్రవారం కోరారు. ఆర్థోపెడిక్ శారీరకలోకం ఉన్నవారు 25 , 27, 30 తేదీలలో హాజరు కావాలని, ఒక్కో క్యాంపులో కొత్తవి 50, రెన్యువల్ 20 ఉన్నట్లు తెలిపారు. వినికిడి లోపు ఉన్నవారు 23వ తేదీన, కొత్తవి 50, పాతవి 20, కంటిలోపము ఉన్నవారు 30వ తేదీన కొత్తవి 30, పాతవి 10, మానసిక రుగ్మత ఉన్న వాళ్ళు 24వ తేదీన కొత్తవి 40, పాతవి 10 స్లాట్స్ ఉన్నాయన్నారు.అర్హత ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంబంధిత డాక్టర్లచే పరీక్షించి వికలత్వ శాతాన్ని నిర్ధారించిన తర్వాతనే సదరం సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఒకవేళ డాక్టర్ అత్యవసర పరిస్థితిలో అందుబాటులో లేనియెడల ఆరోజు జరిగే సదరం క్యాంపు రద్దు చేయబడుతుందని, మీసేవ కేంద్రంలో బుక్ చేసుకుని మెసేజ్ వచ్చిన వారు మాత్రమే ఏరియా హాస్పిటల్ భువనగిరికి ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.

అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన బలరాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

యూటీఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, ఉద్యమ నేత నల్లబెల్లి బలరాం చిన్ననాటి నుండి వామపక్ష భావాలు పునికి పుచ్చుకొని అసమానతులకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో హనుమాన్‌నగర్‌లో స్వగృహంలో నల్లబెల్లి బలరాం భౌతికకాయానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.పేదరికం నుండి పట్టుదలతో విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఉద్యోగం చేస్తూనే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ రంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించిన నిబద్ధతగల వ్యక్తి బలరాం సార్ అని కొనియాడారు.ఉపాధ్యాయ రంగ సమస్యలపై కొట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా పనిచేసి ఉపాధ్యాయులకు అండగా నిలిచి ఉపాధ్యాయమన్నలను పొందిన నిబద్ధతగల వ్యక్తి బలరాం అన్నారు.. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం ,ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ,నాయకులు రాగిరి కిష్టయ్య,ఆదిమూలం నందీశ్వర్, అవ్వారు గోవర్ధన్,బోయ యాదయ్య,రత్నం శ్రీకాంత్,నేరడి మహేష్,తీగుల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బలరాం మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు

సంస్థాన్‌నారాయణపురం: ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు నల్లవెల్లి బలరాం అకాల మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన బలరాం మృతదేహాన్ని చౌటుప్పల్‌లోని ఆయన ఇంటికి వెళ్లి భౌతిక కాయంపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డితో కలిసి పూల మాలవేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి,నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండా శ్రీశైలం భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,బండారు నర్సింహ,టౌన్ కమిటీ సభ్యులు బత్తుల దాసు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వాలి గోవర్ధన్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ బలరాంతో తనకు 30 ఏండ్ల అనుబంధం ఉందన్నారు.నారాయణపురం మండలం సర్వేలో హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన కాలంలో సాక్షరతా ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారన్నారు.1996 ఎంపీపీ దేప జనార్దన్‌రెడ్డి సహాయసహకారాలు అందించారన్నారు.మండలవ్యాప్తంగా యూటీఎఫ్ ఉద్యమనాయకునిగా ఉద్యమాన్ని విస్తృతం చేయడానికి పనిచేశారన్నారు.2004 నుండి 2008 వరకు ఐక్య ఉపాధ్యాయసంఘానికి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షునిగా పనిచేశారని, ఆయన సేవలు మరువలేవన్నారు.బలరాం సార్ నిత్యము పేద ప్రజల మధ్యన ఉంటూ చదువును వైద్యంగా స్వీకరించారని కొనియాడారు.అతను భౌతికంగా



సంస్థాన్‌నారాయణపురంలో..



చౌటుప్పల్‌లో..

రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో శనివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బూడిద భిక్షమయ్యగౌడ్ జన్మదిన సందర్భంగా, రాఘవ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షులు పులిపాలకుల మహేష్ శుక్రవారం తెలిపారు.పట్టణంలోని ప్రకాష్‌గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు, రక్తదాతలు అధికసంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బదిలీపై వెళ్లిన పోలీస్ అధికారికి, వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి మహిళా పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన విజయ్ వీరారెడ్డికి వీడ్కోలు సమావేశం భువనగిరి పట్టణంలోని ఏఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఇన్‌స్పెక్టర్ అర్జునయ్య హాజరై మాట్లాడుతూ ఉద్యోగం చేస్తున్న ప్రతి అధికారి బదిలీపై వెళ్లక తప్పదన్నారు.పనిచేసే సందర్భంలో ఇతర అధికారులతో కలిసి చేసిన అనుభవం జ్ఞాపకాలు ఉంటాయని తెలిపారు. వారు చేసిన మంచి నలుగురు చెప్పుకుంటారన్నారు.అనంతరం ఆయన్ను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్, ఏఎస్సై బత్తిని రాములుగౌడ్, నుస్రత్అలీ, హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి, వేదవతి, లక్ష్మయ్య, ఉమెన్ కానిస్టేబుల్స్ రజియా, రజిత, సునిత, కానిస్టేబుల్స్ హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదెలు మృతి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ వెనుకభాగంలో కరెంటు తీగలు కిందపడడంతో కట్ల యాదగిరికి సంబంధించిన మూడు గేదెలు కరెంట్ తీగకు తాకి మృతి చెందాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు చాలా జరుగుతున్నాయన్నారు.దాదాపు రూ. 3 లక్షల విలువ గల గేదెలు చనిపోయాయని యజమాని బాధతో తెలిపారు.వాటిపైనే నా జీవనాధారం కొనసాగుతుందన్నారు.ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వేడుకున్నారు.

పట్టణ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కొరకు, తగిన విధంగా నిధులు కేటాయించాలని, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య శుక్రవారం కలెక్టర్ హనుమంత్ కే.జెండగేని, భువనగిరిఎంపీ చామలకిరణ్ కుమార్‌రెడ్డిలను కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆలేరు దుర్గమ్మ టెంపుల్ దగ్గర పెద్దవాగు పక్కన, కొలనుపాక రోడ్డు వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ కింద సీసీ రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని ఎన్నోసార్లు మీ దృష్టికి తీసుకు వచ్చానని, కనీసం ఇప్పుడైనా అనుమతించినట్టయితే ఆ ప్రాంతవాసులు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉంటాదని కోరారు.



హైదరాబాద్, వరంగల్ నేషనల్ హైవే ఎన్ హెచ్ 163 రోడ్డుపై సమీపంలో సాయి గూడెం పరిధిలో ఉన్నటువంటి అండర్పాస్ దగ్గర ఎన్ హెచ్ డిపార్ట్మెంట్ వాళ్లు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి ఎలక్ట్రిక్ బిల్లు పే చేయలేదని, రోడ్డుపై అండర్పాస్ దగ్గర లైట్స్ బందుచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఎన్‌హెచ్ వాళ్ళు వెంటనే ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి, ఆ రోడ్డుపై స్ట్రీట్‌లైట్లు బంద్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉపాధి హామీ చట్టం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలోనే ఉందని, ఈ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింప చేయలన్నారు. ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ ఎం ఎస్ ఎం ఈ, ద్వారా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నిర్మాణాలకు యువతకు లోన్లు ఇప్పించడంగానీ, రూరల్‌లో ఎంపీడీవో ఆఫీస్‌తో పాటు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్, కమిషనర్ ఆధ్వర్యంలో లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు. మిషన్ భగీరథ వాటర్ సరిగా రావడం లేదని, పట్టణ పాపులేషన్ ప్రకారం ఎంత రావాలో, సరిపడా వాటర్ ఇప్పించే విధంగా హెచ్ఎండిఏ అధికారులతో మాట్లాడి వాటర్ సరిపడా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆశావర్కర్లకు పరీక్షా విధానం రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



ఆశావర్కర్లకు ప్రభుత్వం పరీక్ష పెట్టేవిధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లాఅధ్యక్షుడు దాసరి పాండు డిమాండ్ చేశారు.శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తెలంగాణ ఆశావర్కర్స్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశావర్కర్లకు పరీక్ష పెట్టే విధానాన్ని రద్దు చేయాలని కోరారు.వారికి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా పారితోషికాలు పెంచాలని,ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పారితోషికాలుెల్లించాలని గతంలో సమ్మె సందర్భంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. అర్హులైన ఆశాలకు ప్రమోషన్లు కల్పించాలని, అధికారుల వేధింపులు ,రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి మాయకృష్ణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసగోని లలిత, జిల్లా నాయకులు రంగ సంతోష, మండల అధ్యక్షురాలు జ్యోతి, నాయకులు చంద్రకళ, అనిత, శోభ, అరుణ, సుజాత, పావని, అనిత, లక్ష్మీ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణానికి చెందిన కామిటికారి సత్తయ్య ఇటీవల పక్షవాతం వచ్చి అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక కాంగ్రెస్ నాయకులు కాసులభాస్కర్ సత్తయ్యను పరామర్శించారు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి 25 కేజీల బియ్యం తక్షణసహాయంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

చేనేతరుణాలను మాఫీ చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

చేనేత కార్మికులు తీసుకున్న బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చేనేత కార్మికులు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో నిర్వహించిన సమావేశంలో కార్మికులు మాట్లాడారు.చేతినిండా పని దొరకత,నేచిన వస్త్రాలు అమ్ముడుపోక నేత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.బ్యాంకు రుణాలు కట్టలేని పరిస్థితిలో ఉన్నామన్నారు.బ్యాంకు వాళ్ల లాయర్ నోటీసులు పంపించడం వలన కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన విధంగానే నేత కార్మికులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కోరారు.గతంలో ఉన్న త్రిబుల్ స్కీం,నూలు సబ్సిడీ,చేనేత భీమా,చేనేత కార్మికులు వృద్ధులకు కొత్త పింఛన్లు వంటి పథకాలన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ,ఎలే అశోక్,సింగంకృష్ణ,గుర్రం సత్యనారాయణ,గంజి రాములు,దోనాల శ్రీను,దోర్నాల దాసు,దోర్నాల సత్యనారాయణ,ఎలే యాదగిరి,విడం వెంకటేశం,కర్నాటి నరేష్,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాం బర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని జులై 23న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు కోరారు.శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముట్టడి ప్రచార కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్ రూ.8200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని కోరారు.దని, విడుదల చేయడంలో కాలయాపన చేస్తున్నదని విమర్శించారు.రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను చెప్పుకుందామంటే విద్యాశాఖ మంత్రి లేడన్నారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాక జిల్లాలో అనేక ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు మూతపడే పరిస్థితి ఉందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,చరణ్య, లక్ష్మీప్రసన్న, ఐశ్వర్య,పద్మజ, గ్రీష్మ,విష్ణువర్ధన్, రాకేష్, అభినయ్, దినేష్, ఈశ్వర్,సిద్ధు, సాయికృష్ణ పాల్గొన్నారు.



పరిశుభ్రతను పాటించండి ..వ్యాధులను తరిమికొట్టండి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వచ్చే వ్యాధులను తరిమికొట్టాలని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా పరిశుభ్రతను పాటించండి.. తరిమి కొట్టండి నినాదంతో మన వార్డు-మన చైర్మెన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణ, మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసు కోవడానికి వాటికి పరిష్కరించడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని తెలిపారు.బీచ్ మహల్ పాఠశాల విద్యార్థులలకు 'పరిశుభ్రత అంశం'పై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల్‌రెడ్డి, 23వ వార్డ్ కౌన్సిలర్ పడిగేల ప్రదీప్ రేణుక, ఇంజనీర్ కొండల్‌రావు, ఎస్సై ప్రసాదరావు పాల్గొన్నారు.

'మానాయకుంట-గురజాల వంతెన మీదుగా బస్సులు నడిపించాలి'

నవతెలంగాణ-అడ్డగూడూరు

నూతనంగా నిర్మించిన మానాయకుంట- గురజాల వంతెన మీదుగా బస్సులు నడిపించాలని సీపీఐ(ఎం) మండల సీనియర్ నాయకులు వల్లంబట్ల శ్రీనివాసరావు కోరారు.అడ్డగూడూరు మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మానాయకుంట బిడ్జి మీదుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఎక్కువగా వ్యాపారనిమిత్తం, బంధుమిత్రులు ఎక్కువగా నకిరేకల్,నల్గొండ ప్రాంతాలలో ఉండడం వలన బస్సుల సౌకర్యం లేకపోవడంతో అడ్డగూడూర్ మండల ప్రాంతం అభివృద్ధి కుంటుపడినట్టేనన్నారు.బస్సులు నకిరేకల్ గురుజాల-మానాయకుంట కలుపుకొని తిరుమలగిరి మీదుగా సూర్యాపేటకు బస్సులు నడిపించాలని కోరారు. అలాగే సూర్యాపేట నుండి అర్వపల్లి ,నాగారం,తిరుమలగిరి అడ్డగూడూర్ మీదుగా మానాయకుంట గురుజాల, శాలిగౌరారం మీదుగా నకిరేకల్ వరకు ప్రభుత్వం బస్సులు నడిపించాలని ఈ ప్రాంత ప్రజల అవసరాలు తీర్చాలని కోరారు.వీరితోపాటు భూపతినాగరాజు, జిల్లా స్వామి, గూడెపు ఎల్లయ్య భూపతి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలి

- సీపీఐ(ఎం) మున్సిపల్‌కార్యదర్శి బండారునర్సింహ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులోని పాటిమీది ఆంజనేయస్వామి దేవాలయం ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులతో కలిసి వారు ఆంజనేయ స్వామి గుడి ఏరియాలో సందర్శించి సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు ఫీట్ల ఎత్తులో మట్టి పోసి మురుగుకాల్వ నిర్మాణం చేశారని, కాల్వ ఎత్తుగా ఉండడం వల్ల మురికినీరు కాల్వ గుండా పోకుండా వీధుల్లో ప్రవహిస్తుందన్నారు. దీంతో దోమలు, ఈగలు, మురికిగుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్ సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, బత్తుల జయమ్మ, అండాలు, యాదమ్మ కృష్ణవేణి, తొర్పునూరి మల్లేశ్, సుర్వి వెంకటయ్య, భావండ్లపల్లి బిక్షపతి, వీరమల్ల యాదయ్య, రాజు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని ఎన్నారం మధిర గ్రామమైన కల్లోనికుంటలో సామరవీందర్‌రెడ్డికి చెందిన పాడిగేదె రోజు మాదిరిగానే పశువులను మేపుతుండగా కిందికి వాలి ఉన్న హెచ్‌టీ విద్యుత్‌వైరు తగలడంతో విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందింది.పాడిగేదె విలువ రూ.లక్ష ఉంటుందని బాధితరైతు వాపోయాడు.ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్‌లో...

రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 65వనెంబర్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, సింగిల్‌విండో వైస్‌చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, నాయకులు ఉబ్బు వెంకటయ్య కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండు మల్లయ్యగౌడ్, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేశ్‌గౌడ్, బొంగు జంగయ్య, ఊదరి నర్సింహ, బొబ్బిళ్ల మురళి, పాలమాకుల యాదయ్య, నల్ల నర్సింహ, ఎమ్.ఎ.ఖయ్యుమ్, పెద్దగోని రమేశ్, దేప రాజు పాల్గొన్నారు.



భువనగిరిలో...

భువనగిరి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలతో వచ్చిన తెలంగాణ బిడ్డలకు రైతు రుణమాఫీ ఏకకాలంలో కాంగ్రెస్ గవర్నమెంట్ రుణమాఫీ చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్‌కుమార్, డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,భువనగిరి అసెంబ్లీ ఇన్‌చార్జి ఎండి వజిత్, భువనగిరి టౌన్ ఇన్‌చార్జి సోమ రవీందర్‌రెడ్డి, భువనగిరి టౌన్ అధ్యక్షులు డాకూరిప్రకాష్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రైతుల కల సాకారమైందని రైతు సంఘం నాయకులు ఎగిడి మల్లయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం రాత్రి అయ్యప్ప పాల డెయిరీ, దాణా దుకాణం వద్ద రైతు రుణామాఫీ తొలి విడతగా రూ.లక్ష రుణామాఫీ చేసిన సందర్భంగా ఆలేరులోని రైతులు సీఎంకు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఒకరికొకరు స్వీట్స్ పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షుడు ఎంఎ ఏజాస్, సాగర్,జెట్ట సిద్దులు,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో...

అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలోని అంగన్వాడీ 3వ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లొడంగి పద్మ వెంకన్నల కుమారుడు యశ్వంత్‌కు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మల్లమ్మ, గర్భిణులు, తల్లులు, పిల్లలు,అంగన్వాడీ ఆయా తదితరులు పాల్గొన్నారు.

వడపర్తిలో నీటిసమస్యతో బావి పూడికతీత

- పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎలిమినేటికృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో నీటిసమస్య తలెత్తడంతో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో శుక్రవారం బావిపూడిక తీత పనులను ప్రారంభించినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్‌మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు నీటి సమస్య ఏర్పడడంతో ఇట్టి విషయాన్ని గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన మాజీ సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడగా, వెంటనే గ్రామంలో నీటిసమస్య మరలా తలెత్తకుండా ఉండాలని బావిపూడికతీత పనులను ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర మహేష్, ముదుగుల ఆనంద్, జూపల్లి సురేష్ , మెడబోయిన చింటూ, ఆంజనేయులు, శ్రీశైలం, తుమ్మల లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



శ్రీ ఆందోల్ మైసమ్మ బోనాలు ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ తల్లి దేవాలయం 19 వ వార్షికోత్సవ సందర్భంగా బోనాల వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి.మొదటి రోజు శాలివాహన బోనం అమ్మవారికి పెట్టి నైవేద్యం సమర్పి ంచారు. మూడు రోజులు జరిగే బోనాలవేడుకలలో భాగంగా మొదటిరోజు శాలివాహనులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు సిలువేరు వెంకటేష్, గౌరవాధ్యక్షులు మల్కాజ్ గిరి బాబు, ఉపాధ్యక్షులు మల్కాజ్‌గిరి నర్సింహ, మాజీ ఉపసర్పంచ్ మల్కాజ్‌గిరి కృష్ణ, సిలువేరు కాశయ్య, మల్కాజిగిరి రమేష్, అంజయ్యమల్కాజ్‌గిరి అంజయ్య, సిలువేరు యాదయ్య,మల్కాజిగిరి పాపయ్య, సిలువేరు నరసింహ ,మల్కాజిగిరిమల్లేష్, చిలువేరు బుచ్చయ్య మల్కాజ్‌గిరి శ్రీశైలం, గంగాధరి గణేష్, మల్కాజ్‌గిరి నర్సింహ, చిలువేరు బాలయ్య, మల్కాజ్‌గిరి గిరి వర్ధన్,సిలివేరు మధు,మల్కాజ్‌గిరి, రాజశేఖర్ పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్



బదిలీపై ఇతర మండలాలకు వెళ్ళిన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ నకిరేకల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు కడారు అనిత, ప్రధాన కార్యదర్శి బిక్షమయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పోతుల రామచంద్రయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి కందాల చంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు వంటల ఆనంద్ బాబు, రాష్ట్ర బాధ్యులు సత్యనారాయణ, కప్పల యాదయ్య, మారపాక నరసయ్య, చామల నరసయ్య, నాయిని మధు, మందడి చంద్రారెడ్డి, సింగరి రామ్మూర్తి ,చింతకాయల పుల్లయ్య, సారంగి శ్రీనివాస్, నాగేంద్రప్రసాద్, సునీత ,అనిత, రమేష్ రెడ్డి ,పద్మ ,కొండ లక్ష్మి పాల్గొన్నారు.

బడిని మరవని పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్‌పల్లి యందు చదువుకున్న 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు,తమకు చదువు నేర్పిన బడిని మరచిపోలేదు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు సూక్తుల బోర్డులు శుక్రవారం బహుకరించారు. తరగతికి ఆరు చొప్పున, పది తరగతి గదులకు మొత్తం 60 సూక్తుల బోర్డులు తయారుచేయించి పాఠశాల ప్రధానోపాధ్యాయుల మరియు విద్యార్థినీ,విద్యార్థుల చేతుల మీదుగా నేడు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాసరి శ్రీరాములు, బి.బిక్షమా చారి,అర్థం శ్రీనివాసులు, గంజి శ్రీనివాసులు, గోసుల వెంకటేశంలు పాల్గొని పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దునుక రాములు, దాసరి శ్రీరాములు మాట్లాడుతూ సూక్తులు మన జీవితాన్ని సన్మార్గంలో నడిపగలవని తెలిపారు.వాటిని ఆచరించాలని కోరారు.

అంబరాన్ని అంటిన రైతన్న సంబరాలు

- **రైతును రారాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎమ్మెల్యే వేముల వీరేశం**

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్‌లో కురిసిన జోరు వర్షంలో రైతన్న సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు రైతన్నలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, డప్పు, డిజె చప్పుల మధ్య జోరు వర్షంలో రైతులు డ్యాన్సులు వేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వం అని నిరూపించాడన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మాయమాటలతో పబ్బం గడుపుకుంటున్న ప్రతిపక్షాలకు రుణమాఫీ దెబ్బతో దిమ్మతిరిగి పోయిందన్నారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత కరెంటు, రుణమాఫీ పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు దేశంలో ఏ ప్రభుత్వం చేయనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులకు 7 వేల కోట్ల వడ్డీ కడుతున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంతోపాటు ప్రజాస్వామ్య పాలనను తీసుకొచ్చిందన్నారు. ముఖ్యమంత్రి తో మాట్లాడి పది ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేసుకుందామన్నారు. త్వరలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, నాయకులు గాదగోని కొండయ్య, చెవ్వుగోని శ్రీనివాస్, గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న పాల్గొన్నారు.

నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



వర్కట్‌పల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పోరు బాటలో భాగంగా ధర్మారెడ్డి కాల్వకు అనుసంధానంగా ఉన్న బిడ్జిపై వెంటనే నూతనబిడ్జిని నిర్మాణం చేపట్టాలని శుక్రవారం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సర్వే నిర్వహించగా వర్కట్ పల్లి నుండి పొద్దుటూరు కు వెళ్లే లింకు రోడ్డులో ప్రమాదకరంగా మారిన బిడ్జిపై నూతన బిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం పొద్దుటూరు-వర్కట్‌పల్లి గ్రామాల ప్రజలతోపాటు వందలాది మంది రైతాంగం తమ పంట పొలాలకు వెళ్తున్నారన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువకు చెందిన బిడ్జి ప్రమాదకరంగా మారిందన్నారు.ఒకవైపు గోడ మొత్తం కూలిపోయి దీని మీదుగా ప్రయాణం చేసేవారు ఎప్పుడు కాలువలో పడిపోతారో తెలియని పరిస్థితి దాపురించిందని తెలిపారు.అనేకమంది రైతులు తమ ధాన్యాన్ని ఈ బిడ్జి ద్వారా తీసుకుపోవడానికి రాకపోకలు సాగిస్తారని ఎలాంటి ప్రమాదం జరగకముందుకే ముందస్తుగా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నూతన బిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటుకు, కుక్క కాటుకు వైద్యం అందక చౌటుప్పల్ భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అనేకమంది రైతులు పంట పొలాల్లో పాముకాటుకు ఈ మధ్య గురై తీవ్రమైన ఇబ్బందులు పడ్డారన్నారు.ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,చేగురి నర్సింహ, రొండి మల్లేశం,గోగు కిష్టయ్య, చేగురిరాములు, రైతులు మీసాల మల్లయ్య,ఏర్పుల అశోక్, మీసాలరవీందర్,రొండిఐలయ్య,బంగారు నర్సింహ,పల్లెర్ల శ్రీకాంత్, మీసాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలకేంద్రంలోని ఆధార్‌కేంద్రం ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు అందుబాటులో ఉంచాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ పార్టీ పోరుబాటలో భాగంగా తాళం వేసి ఉన్న ఆధార్ కేంద్రం వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఉండబడిన ఏకైక ఆధార్‌కేంద్రం నిత్యం తెరవకపోవడంతో 30 రోజుల వరకు ఆధార్ కేంద్రం మూసివేయబడుతుందని బోర్డు పెట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దీంతో వేరే మండలాల్లో చేయించుకుంటున్నారన్నారు. ఇదేంటని నిర్వాహకులను ప్రశ్నించగా సర్వర్ రావడం లేదని, అందుకే మూసి ఉంటుందని నిర్లక్ష్య ంగాసమాధానం ఇస్తున్నారన్నారని విమర్శించారు.గామీణప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఉన్న ఒక్క ఆధార్‌కేంద్రం పనిచేయ కపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని ఆధార్‌కేంద్రం ప్రతిరోజు సక్రమంగా నడిచేలా చర్య తీసుకోవాలని, సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, గాదె నరేందర్, మండల కమిటీ సభ్యులు కందులహనుమంతు, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, వేములసైదులు, గొరిగె సోములు, ఎర్ర రవిందర్, కట్ట అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాది నర్సింహకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

జూనియర్ సివిల్ జడ్జి రామన్నపేట, చౌటుప్పల్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైన న్యాయవాది మక్తాల నర్సింహను శుక్రవారం చౌటుప్పల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కక్షిదారులకు మంచి సేవలు అందించి ఉత్తమ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, జాయింట్ సెక్రటరీ జెల్ల రమేశ్, కోశాధికారి పడమటి మహిపాల్‌రెడ్డి, మహిళా రిప్రజెంటేటీవ్ అల్లి స్వాతి, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, జక్కర్తి శేఖర్, వాకిటి నర్సింహారెడ్డి, బాల్యం వెంకటాచలం, పాల పరమేశ్, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, శ్రీశైలం, నాగరాజు, రవీందర్, జంగయ్య, సత్యనారాయణ, బడుగు శ్రీకాంత్, జ్యోతి, రాఘవేందర్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ-నకిరేకల్



రైతులకు ఏకకాల రుణమాఫీ సందర్భంగా శుక్రవారం మండలంలోని పాలెం గ్రామంలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ మండల వైస్ ప్రెసిడెంట్ ఏ కుల గణేష్, మాజీ ఉపసర్పంచ్ పి.మల్లారెడ్డి, నాయకులు చింత పున్నమయ్య, కల్లేపల్లి విజయ్, చింత శివ, ఎన్ ఎస్ యు ఐ ప్రతినిధులు చెవ్వుగో ని సందీప్, పెరమాల నరేష్, బొబ్బిలి యాదగిరి, బొల్లం పురుషోత్తం, బందెల యాదగిరి, నోముల వెంకన్న, నోముల సత్తయ్య, పాపులు, రైతులు పాల్గొన్నారు.

మంగళపల్లిలో రైతు రుణమాఫీ సంబరాలు

నకిరేకల్ మండలం మంగళపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మాజీ ఎంపీపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూల శ్రీకాంత్ , బచ్చుపల్లి మునేందర్ రావు, గుండాల సోమయ్య పోలగోని రాములు,బొల్లెద్దు లక్ష్మయ్య , పెరుమాళ్ళ నాగయ్య ,నకిరేకంటి అంజయ్య ,పూల బాలాజీ , తుమ్మల పిచ్చయ్య ,పాక క్రిష్ణయ్య ,కోయగూర అనీల, రమేష్ ,కందికంటి శ్రీనివాస్ ,కందికంటి యల్లయ్య ,గునగంటి సురేష్ ,బొల్లెద్దు నాగరాజు ,మంద నాగయ్య పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం సంతోషదాయకమని చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులు తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో రుణమాఫీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ ,రేముడాల లింగస్వామి, వెలిమినేడు మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, మాజీ ఎంపీటీసీలు ఎద్దులపూరి కృష్ణ, సాగర్ల గోవర్ధన్ , అద్దెల లింగారెడ్డి, శేఖర్,చంద్రకాంత్ రైతులు పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మునగాల

సాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేస్తున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ కాల్వపై డ్యూటీలు నిర్వహించాలని చెప్పారు. మండలం కొక్కిరేణి నుండి కృష్ణానగర్ వరకు కాలువలో ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా చూడాలని తెలిపారు. కాల్వపై బుంగలు పడినచో వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. కాల్వలోకి ఎవరూ దిగకూడదని తెలిపారు. ఇరిగేషన్ ,పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీఐ కొండల్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ రూరల్ సీఐ కొండల్ రెడ్డిని బీజేపీ నాయకులు శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్‌గౌడ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సాయన్న, నాయకులు వనం వేణు, పందాల సైదులు, కాడింగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడవెల్లిలో ముగిసిన మొహర్రం వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



హిందూ,ముస్లింకుల మతాలకు అతీతంగా నిర్వహించుకునే మొహర్రం వేడుకలను మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో గత 10 రోజుల నుంచి ఘనంగా నిర్వహించారు. ఈనెల 8వ తేదీన ప్రారంభమైన మొహరం వేడుకలు గ్రామంలో 16వ తేదీన చిన్న సరిగెత్తు ఎత్తు 18వ తేదీన పెద్ద సరిగెత్తు వేడుకలను నిర్వహించగా 19వ న సన్నాయి చప్పుళ్ళ మధ్య పీర్లను ఇంటింటికి తీసుకెళ్తూ శుక్రవారం రాత్రి ముజావర్లు పీర్లను బావ్ కి తరలించి పాతాలు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గత వారం రోజులుగా మొహరం వేడుకలు పెద్ద పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ముజావర్లు, హిందూ ముస్లిం సోదరులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బాధితులకు నేడు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ నేడు మండల పరిధిలోని అలుగునూరులో ఇటీవల విద్యుత్ ప్రమాదంతో గేదెలు మృతి చెందిన బాధిత రైతులకు ఇచ్చే నష్టపరిహారం చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-మునగాల



మండలంలోని వివిధ పాఠశాలలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులకు హాజరు కాని డాక్టర్ రవీందర్ మరియు సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని, ఎక్కడ పని చేసిన వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కర్విరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్న సిహెచ్ శ్రీనయ్య, స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా పదోన్నతి పొందిన హరీష్ నాయక్‌లకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గొర్రె మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యుద్ఘాతంతో గొర్రె మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని మాండ్ర గ్రామంలో చోటుచేసుకుంది. మాండ్ర గ్రామంలో గుండెబోయిన శ్రీశైలం గొర్రెల కాపరి అతను తన వృత్తిరీత్యా గొర్రెలు మేపుకొని తన ఇంటికి తోలుకొని వస్తుండగా మార్గమధ్యంలో మాండ్ర గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద గ్రామంలోనికి సప్లై అయ్యే కరెంటు ట్రాన్స్ఫారం బుడ్డి వద్ద వర్షం పడుతుండడంతో తన గొర్రె అట్టి విద్యుత్ వైర్లకు తగిలి గొర్రెకు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.

డిండి లిఫ్టు ఇరిగేషన్‌ను మూడేండ్లలో పూర్తిచేస్తాం

నవతెలంగాణ-డిండి

గత ప్రభుత్వం డిండి లిఫ్టు ఇరిగేషన్‌కు 4 చోట్ల కట్టలు వేశారేతప్ప వాటికి నీరు రప్పించలేదని, వాటిని పూర్తి చేయటంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల నేతృత్వంలో వచ్చే మూడు సంవత్సరాలలో డిండి లిఫ్టు ఇరిగేషన్ పనులను పూర్తిచేస్తామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్ అన్నారు. శుక్రవారం డిండి మండలం కేంద్రంలో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్‌చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందన్నారు. రైతులకు రుణమాఫీ ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, 3 విడుతలుగా రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, ఇప్పటి వరకు 3500 ఇండ్లు ఈ నియోజకవర్గంకు మంజూరైనవని ఆయన అన్నారు. ముఖ్యమంత్రికి నచ్చచెప్పి 1500 ఇండ్లు మంజూరు చేయించి సంవత్సరానికి 5000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు మహిళలకు సోనియాగాంధీ ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత బస్సు సౌకర్యమును కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యము చేయించుకొనేందుకు ఏర్పాటు చేసిందన్నారు. తెల్లరేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వటం జరుగుతుందన్నారు. త్వరలో తెల్లరేషన్‌కార్డులు ఇచ్చే కార్యక్రమము చేపడుతుందన్నారు. ఎస్-ఎల్‌బిసీ టర్నల్‌తోపాటు డిండి లిఫ్టు ఇరిగేషన్‌ను 3 యేండ్లలో పూర్తిచేస్తామన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడలక ఆసుపత్రిగా మారుస్తామని ఆయన అన్నారు. అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. డిండి మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తానుండి అగ్రికల్చర్ ఫాం వరకు డబుల్‌రోడ్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. డిండి మండల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడలక ఆసుపత్రిగా మారుస్తామని ఆయన అన్నారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, దొంతినేని వెంకటేశ్వర్‌రావు, సిరాజ్‌ఖాన్, తవక్లాపురం పీఏసీఎస్ చైర్మెన్ తూం నాగార్జున్‌రెడ్డి, తిప్పర్తి రుక్మారెడ్డి, యాదగిరిరావు, చెంద్రారెడ్డి, కలీం, శ్రీనివాస్‌గౌడ్, ఎమిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీపీఐ నాయకులు బి.వెంకటరమణ, తూం బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రైతు భరోసా సొమ్ము ఇవ్వకుండా రుణమాఫీ చేస్తున్న అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అసలు నిజాలు పక్కనబెట్టి ప్రజలను మభ్య పెట్టేందుకు పాలాభిషేకం పేరుతో 11 లక్షల మంది రైతులకు ద్రోహం చేస్తున్నారన్నారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం నిలబడలేదన్నారు. ఏకకాలంలో వడ్డీతో కలిపి 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, చిలుకూరి శ్యామ్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మోదల అశోక్ ,మేడి నవీన్ పాల్గొన్నారు.

ఎర్ర జెండా పేద ప్రజల ప్రాణవాయువు

- **సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఎర్రజెండా పేద ప్రజల ప్రాణవాయువు అని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో జరిగిన సీపీఐ నేరేడుచర్ల-పాలకవీడు మండలాల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు లేని, తన, మన అనే స్వార్థం లేని ఒక నూతన సమాజం నిర్మించాలన్నదే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని, ప్రకృతి ఇచ్చిన భూమిపైన అందరికీ హక్కు ఉండాలని, ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలు పేద ప్రజల దరిచేరకుండా బూర్జువా పార్టీల నేతలు తన్నుకు పోతున్నారని దేశ సంపద కేవలం 10 శాతం మంది వద్ద పోగుబడి పోతున్నదని అన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పెట్టుబడిదారి వర్గాలకు తొత్తులుగా మారిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేసేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఈ సమావేశానికి రావుల సత్యం అధ్యక్షత వహించగా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మండల సీపీఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సీపీఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, సీపీఐ నాయకులు ముత్యాల భాస్కర్, బెల్లంకొండ గోవిందు గౌడ్, అరుణ పాల్గొన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌ఫో పోస్టర్లను ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 26,27,28వ తేదీల్లో ఎల్‌బీనగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరుగనున్న ఫొటో ఎగ్జిబిషన్, ఫొటో ఎక్స్‌ఫో పోస్టర్లను శుక్రవారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండలకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లో ఫొటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేని రవీందర్, మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలుగౌడ్, విశ్వనాథ చంద్రశేఖర్, మెట్టు రామచంద్రారెడ్డి, చింతల గణేశ్, కందగట్ల కృష్ణ, ఉడుగు రమేశ్‌గౌడ్, గంగాపురం కాటంరాజుగౌడ్, తమ్మకొండ నవీన్, నల్లంకి మహేశ్, రోషనగారి రాఘవేంద్రగౌడ్, సుక్క స్వామి, వనం రుషి, భారత మధు, పగడాల శంకర్, దేశగోని రాజు, కందగట్ల శంకర్, నరేశ్, రాజేశ్, నవీన్, రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రం పచ్చగా ఉండాలంటే చెట్లు నాటాలి

- **ఎమ్మెల్యే జయ్‌వీర్ రెడ్డి**

నవతెలంగాణ-త్రిపురారం



రాష్ట్రం పచ్చగా ఉండాలంటే అధిక సంఖ్యలో మొక్కలు నాటితే వర్షాలు పుష్కలంగా కురుస్తాయని ఎమ్మెల్యే జయ్‌వీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 75 వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత వన మహోత్స అమలు చేస్తున్నాం అని మొక్కలు నాటితే వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు అధికంగా కురిసి రైతులకు పంటలు సంవృద్ధిగా పండుతాయి అన్నారు. పాఠశాలల విద్యార్థులతో ఫోటోలు దిగిన ఎమ్మెల్యే విద్యార్థులతో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రమీల, ఇంఛార్జి ఎంపీఓ రాజేందర్, మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు బిట్టు రవి కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, పొలగాని సైదులు, పార్టీ ఉపాధ్యాయులు, రవి, విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులన్నింటిని నింపాలి :ఏఐకేఎఫ్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

సాగర్ కాలువ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చెరువులన్నీ నింపాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కులమట్టయ్య అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పందిళ్ళ చెరువు, యాదిరిపల్లి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నీరు లేక చెరువులన్నీ ఎండిపోయాయని దీంతో భూగర్భ జలాలు అడగండి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. చెరువు నీటితో మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి, బాదలాపురం, రుద్రారం, లక్ష్మీపురం గ్రామాలలో రైతులు వరి సాగు చేస్తున్నారన్నారు. చెరువులు ఎండిపోవడంతో ఆయా గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమీపాన సాగర కాలువ ప్రవహిస్తున్న చెరువులు నింపుకునే పరిస్థితి లేదన్నారు. తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న జిల్లా ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గాని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఉమ్మడి జిల్లాలోని చెరువులు నింపకుండా రెవెన్యూ పోలీస్ అధికారులను కాపలా పెట్టి పాలేరు రిజర్వాయర్ కు నీరు తరలించడం పక్షపాత ధోరణికి నిదర్శనం అన్నారు. వెంటనే సాగర్ నీటితో చెరువులన్నింటిని నింపేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల: నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా తాగునీటి అవసరాల కోసం చెరువులు కుంటలు నింపాలని సోషల్ వర్కర్ గంధం సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత ఏడాది వర్షాలు లేక పోవడంతో చెరువులు ఎండిపోయాయని గుర్తుచేశారు. దీంతో భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగంటి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా అనేక గ్రామాల్లో తాగు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత మూడు నెల క్రితం సాగర్ కాల్వకు నీరు విడుదల చేసినప్పటికీ అవి నేరుగా పోలీసుల పహారాతో ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్‌కు తరలించారని తెలిపారు. దీంతో కాలువ పరిధిలో ఉన్న గ్రామాల్లో చెరువులు నింపలేని పరిస్థితి దాపురించిందన్నారు. వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా చెరువులు నిండే వాన రాకపోవడంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు తప్పటం లేదన్నారు. ప్రస్తుతం ఎడమ కాల్వకు నీరు విడుదల చేసినందున తక్షణమే చెరువులను నింపాలని డిమాండ్ చేశారు.

గీత ఫెడరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించండి

నవతెలంగాణ-నకిరేకల్



శాసనసభ బడ్జెట్ సమావేశంలో గీత ఫెడరేషన్ కు రూ. 5 వేల కోట్లు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చొగోని సీతారాములు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కె.ఆర్ ట్రస్టు భవనంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం గుడుగుంట్ల బుచ్చి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత వృత్తి నానాటికి క్షీణించి పోవడంతో యువత ఈ వృత్తిపై ఆసక్తి చూపడం లేదన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని ఇచ్చి అందులో హైబ్రిడ్ పొట్టి వంగడాలైన తాటి, ఈత చెట్లను నాటి వాటి రక్షణను ప్రభుత్వమే చూడాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి గీత పరిశ్రమను ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమను ప్రోత్సహించినట్లయితే యువతకు ఉపాధి కల్పించిన వారవుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గీత కార్మికునికి టీవీఎస్ ద్విచక్ర వాహనం, 15 మంది ఉన్న గ్రూపుకి రూ. 30 లక్షల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత ఫెడరేషన్‌కు రూ.5 వేల కోట్లు కేటాయించాలని, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు కొప్పుల అంజయ్య, నకిరేకల్ గౌరవ అధ్యక్షులు ఏర్కలి అంజయ్య, కట్టంగూరు గౌరవ అధ్యక్షులు తండు నరసింహ, నకిరేకల్ మండల ఉపాధ్యక్షులు పోసేటి వీరయ్య, సంఘం మండల సహాయ కార్యదర్శి రాచకొండ గోవింద్, కొప్పుల వెంకటేశ్వర్లు, బాధిని రాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | జులై 20, 2024 | www.navatelangana.com

బాపూజీ మృతి బాధాకరం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని బాలాజీ నగర్ తండాకు చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బావుజీ మెగావత్ జాన్య మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మృతదేహంపై పూలమాల ఉంచి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బస్సీలాల్, సంగు నాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రు నాయక్, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

నోట్ బుక్స్, బ్యాగ్స్ పంపిణీ




నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ గారి సహకారంతో శుక్రవారం నోట్ బుక్స్ ,బ్యాగ్స్, పాఠశాలకు మహనీయుల చిత్ర పటాలు అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం ఉంటదని అన్నారు. గ్రామ యువకులు కస్తూరి ఫౌండేషన్ ఛైర్మన్‌ను కస్తూరి శ్రీచరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు శ్రీను నాయక్, నాంపల్లి సతీష్, మట్టిపల్లి శ్రీశైలం,పోలగోని శ్రీకాంత్, ఆరగంటి వీరేశం, పంగ లింగస్వామి, శ్రీకాంత్, పోలగోని నాగరాజు, జగన్ ,నాంపల్లి సైదులు,మహేష్ ఉపాధ్యాయులు రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆ రెండు నియోజకవర్గాలపై.. కపట ప్రేమ







జిల్లాలోని సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాలపై మంత్రులు, అధికారులు కపట ప్రేమ చూపుతున్నారు. కేవలం కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో మాత్రమే నిత్యం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదేవిధంగా ఈ రెండు నియోజకవర్గాలకు నిధుల వరద పారుతుంది. ఇవి తప్పితే మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- వారి నియోజకవర్గాలకే నిధుల వరద
- నియోజకవర్గాలకే పరిమితమైన మంత్రులు
- కుంటుబడిన అభివృద్ధి
- సమీక్షలు, సమావేశాలు నిల్
- ఇబ్బందుల్లో ప్రజలు

నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల గడుస్తున్నప్పటికి నేటికి కూడా ఈ రెండు నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఏడు నెలల నుండి ఒక్క అభివృద్ధి శిలాఫలకానికి నోచుకోలేదు. ఇక్కడ బీఆర్ఎస్ నుండి మూడవ సారి ఎమ్మెల్యే గా గెలిచిన గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాత్రం పూర్తి స్థాయిలో రాష్ట్ర రాజకీయాలపైనే ఫోకస్ పెట్టి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో తమ ప్రభుత్వం లేదు కదా ఎందుకు లే అని ఆయన నియోజకవర్గం పై దృష్టి సారించడం లేదనే అపవాదు నెలకొంది.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాత్రం కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలకు మాత్రమే మంత్రి అయినట్లుగా వాటికి అభివృద్ధి నిధులు కేటాయిస్తూ సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలను విస్మరిస్తున్నట్లు విమర్శలు నెలకొన్నాయి. ఆయన ఇంతవరకు ఈ రెండు నియోజకవర్గాలకు ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించక పోవడం గమన్హారం. కేవలం ఉత్తమ పద్మావతి ప్రాతినిధ్యం వహిస్తున్న కోదాడ తో పాటు తన నియోజకవర్గమైన హుజుర్ నగర్ లకె కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభంలో సూర్యాపేట లోని ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఒక కార్యక్రమం , ఆత్మకూరు యస్ మండలం లో కాకి దయాకర్ రెడ్డి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నా తర్వాత ఆయన నియోజకవర్గంలో అడపాదడపా ప్రెస్ మీట్ లు పెట్టి పోతున్నారే తప్ప

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం, నిర్వహించక పోవడం గమన్హారం. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తన నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి సీతక్క లను కలిసి వినతిపత్రాలు అంజేశారు. తుంగతుర్తిలో కూడా మంత్రి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించని పరిస్థితి నెలకొంది. ఈయన తో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంతవరకు నియోజకవర్గ మొఖం కూడా చూడక పోవడం పట్ల పలు విమర్శలు నెలకొన్నాయి.

సూర్యాపేట అభివృద్ధి కోసం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు నియోజక వర్గానికి కేటాయించిన 10 కోట్లలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దామోదర్ రెడ్డి పట్టణానికి 3కోట్లా 30 లక్షలు కేటాయించగా మిగిలినవి నియోజక వర్గంలోని మండలాలకు ఆయన కేటాయించారు. పట్టణానికి కేటాయించిన 3కోట్లా 30 లక్షలకు నేటికి కూడా టెండర్ కు నోచుకోలేదు. అదేవిధంగా ఇప్పటి వరకు ఇక్కడ సమస్యలు, అభివృద్ధి పై మంత్రులు కానీ జిల్లా స్థాయి అధికారులు కానీ నేటి వరకు ఎలాంటి సమీక్షలు, సమావేశాలు నిర్వహించని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.

ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా తాను ఎక్కడ ఉంటే అక్కడికే జిల్లా అధికారులను పిలుపించుకొని తన రెండు నియోజకవర్గాలకు చెందిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షలలో సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాల ఊసే ఎత్తడం లేదు. కనీసం జిల్లా స్థాయి అధికారులైన వీటిపై సమీక్షలు జరుపకపోవడం అన్యాయమని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రధానంగా ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉండం వల్ల మంత్రులు పట్టించుకోవడం లేదా అని పలువురు అనుమానిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 400 మందికి కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ కింద చెక్కులు పంపిణీ చేయాల్సి ఉన్న కూడా ఆ కార్యక్రమం కూడా ముందుకు పడడం లేదు. ఇలా ఎన్నో కార్యక్రమాలు ఆటకెక్కుతున్న పరిస్థితి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 70వేల మంది ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన విషయం తెల్సిందే. అదేవిధంగా ఇటివలే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి కి 70వేల మెజార్టీ నియోజకవర్గ ప్రజలు ఇచ్చారు.మరి ఈ క్రమంలో ఈ నియోజకవర్గం పై ఎందుకు ఈ వివక్ష అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పటేల్ రమేష్ రెడ్డి కి టూరిజం శాఖ చైర్మెన్‌పదవి ఇచ్చారు కాబట్టి అదే తరహాలో నియోజకవర్గ ఇన్‌చార్జి దామోదర్ రెడ్డి కి కూడా ఏదైనా పదవి ఇచ్చి పార్టీలకతీతంగా వీరిద్దరితో నియోజకవర్గాన్ని అభివృద్ధి పర్చాలని ఇక్కడి ప్రజలు ముఖ్యమంత్రిని కోరుతున్నారు. మరి ఫైనల్ గా ఏం జరుగుతుందో వేచిచూడాలి.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాలలో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. నేటి మెడికల్ ఆఫీసర్లకు కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతి మెడికల్ ఆఫీసర్ ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి జ్వరము వచ్చిన వారిని గుర్తించి వెంటనే చికిత్స అందించాలన్నారు. వైద్యాధికారులు తమ పరిధిలోని వసతి గృహాల గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే వారికి చికిత్స అందించాలన్నారు. తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. జిల్లాలో సిజేరియన్ కాన్పుల యొక్క శాతము ఎక్కువగా ఉన్నదని, కావాలని ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ సెక్షన్లు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రుల యొక్క అనుమతులను రద్దు చేస్తామని, వైద్య ఆరోగ్యశాఖ వెంటనే అధిక సిజేరియన్ సెక్షన్ కాన్పులు నిర్వహిస్తున్న ఆసుపత్రులను గుర్తించుటకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహించాలన్నారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి, చట్ట విరుద్ధ అబార్షన్ నిర్వహించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలను సమీక్షించి వైద్యాధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇచ్చినారు.ఈ సమీక్ష సమావేశంలో ఇన్చార్జి డి ఎమ్ హెచ్ డాక్టర్ డి చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ కోటి రత్నం డాక్టర్ నాజియా తబస్సుమ్ మీడియా అధికారి అంజయ్య గౌడ్,

నేలపట్లలో సీపీఐ(ఎం) పోరుబాట



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పిలుపుమేరకు పల్లె పల్లెనా పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గంగాదేవిసైదులు, జిల్లా కమిటీ సభ్యులుగడ్డం వెంకటేశం మాట్లాడారు.గ్రామంలో ప్రధానంగా మురుగు నీటిపారుదల సమస్యను గుర్తించారు.పథానంగా ఎస్సీ కాలనీ నుండి ఈదుల వాగు వరకు సుమారు 2 కిలోమీటర్లు మురుగు కాలువ నిర్మించినట్లయితే మురుగునీరు పంపించడానికి అవకాశం ఉంటుందనీ తెలిపారు.ఈరకంగా నిర్మించకపోతే పాత ఎస్సీ వాడ నుంచి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందని, తద్వారా పంటపొలాలు ఉన్న రైతులు నష్టపోతారన్నారు.తమ గ్రామం నుండి భువనగిరికి వెళ్లాలంటే ప్రధానంగా వర్కట్‌పల్లి,-సంగెం గ్రామాల మీదుగా వెళ్లాల్సి ఉంటుందని, మా గ్రామానికి రెండు నియోజకవర్గాల సరిహద్దు అనగా భువనగిరి, మునుగోడు ఉండడం వల్ల ఈ సరిహద్దుల మూలంగా రెండు నియోజకవర్గాల శివారు ప్రాంతంలో ఒక కిలోమీటరు రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని,దానికి మరమ్మతులు చేపట్టాలన్నారు. నేలపట్ల గ్రామానికి పెద్ద కొండూరు,చిన్న కొండూరు, మందోల్లగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల గ్రామాల మీదుగా ఈదుల వాగు సుమారు 9 కిలోమీటర్లు పారుతూ ఉంటుందన్నారు.ఏ చిన్న వర్షం వచ్చినా నేలపట్ల గ్రామానికి వర్కటిపల్లి గ్రామానికి పూర్తిగా సంబంధాలు ఉండవన్నారు.దీంతో ఈదులవాగు పై కల్వర్టు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్, రాగిరి కిష్టయ్య మండల కమిటీ సభ్యులు పల్లె మధు, కృష్ణ, నేలపట్ల శాఖ కార్యదర్శి దెబ్బటి బక్కయ్య, సహాయ కార్యదర్శి యనమల సంజీవ,గ్రామ సీనియర్ నాయకులు బుట్టికృష్ణ, పబ్బతి పుల్లయ్య,బుట్టి బాలరాజు,బత్తుల వేణు, కుర్లపల్లి గంగాధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పనులను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో చేపట్టిన వైటిపిఎస్, ప్రభుత్వ వైద్య కళాశాల, అలాగే మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఎస్ జిఎఫ్ కింద మంజూరైన పనులు,ఇతర ప్లాన్ల కింద మంజూరైన వివిధ రకాల ప్రభుత్వ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ పనుల పూర్తికి గాను,వంగమర్తి, గొట్టుముక్కల టీజీఎండిసి రీచుల నుండి ఎలాంటి అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా అవసరమైన ఇసుకను వెంటనే పంపించాలని ఆదేశించారు.పైన పేర్కొన్న ప్రభుత్వ పనులకు ఇసుకను పని దినాలలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పంపించాలని, అలాగే ఇసుక పంపించే ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో ఇసుక వాహనాలను పర్యవేక్షించేందుకుగాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క ఇసుక వాహనం దుర్వినియోగం చేసినా, లేదా నిర్దేశించిన ప్రకారం కాకుండా ఇతరత్రా పనులకు వినియోగించిన అలాంటి వాహనాలపై క్రిమినల్ కేసు నమోదు చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా చేపట్టిన అన్ని సివిల్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన ఇసుకను వెంటనే ఇవ్వడం జరుగుతుందని, అదే సమయంలో ఇసుక ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా పోలీస్, రెవెన్యూ, మైనింగ్, టీజీ ఎండిసి శాఖల ద్వారా పూర్తిస్థాయిలో పర్యవేక్షించేందుకు ఆయన ఆదేశాలు జారీ చేశారు

కేంద్ర పథకాల క్షేత్రస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలి

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈనెల 22 నుండి పార్లమెంట్ మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్నందున పార్లమెంట్ సభ్యుడినైనా నుండి ప్రజలు ఎన్నో ఆశిస్తారన్నారు.వారి అంచనాలకు అనుగుణంగా ప్రశ్నోత్తరాల సమయంలో జిల్లా ప్రజల సమస్యలపై వివరించడానికి ఇలాంటి సమీక్షా కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇన్‌పుట్ అందించి అందుకు అనుగుణంగా అభివృద్ధి నిధులు పొందాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.31 వేల కోట్లతో ఆగష్టు చివరిలోపు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నారని తెలిపారు.జనగాం యాదాద్రి స్టేషన్ పనుల నిధులు శాంక్షన్ అయ్యాయని, జనగాం స్టేషన్ 50 శాతం, యాదాద్రి స్టేషన్ 20 శాతం పనులు కావడం జరిగిందని, డిసెంబరు చివరి లోగా అన్ని పనులు పూర్తి అయ్యేలా రైల్వే అధికారులు పూనుకోవాలని తెలిపారు. ఆలేరు పెద్దవాగు అండర్ పాస్ రోడ్ విస్తరణ అవసరమున్నందున రైల్వే శాఖ దృష్టికి తెస్తామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీస్ పై మాట్లాడుతూ చిట్యాల- భువనగిరి రోడ్డు విస్తరణ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చి అనుమతులు సాధిస్తామని తెలిపారు. భువనగిరి ఎయిమ్స్ ఆసుపతిపై మాట్లాడుతూ ప్రతి రోజూ 2500 మందికి పైగా ఔట్ పేషెంట్లకు సేవలందిస్తున్నందున వారికి సరైన క్యూలైన్ సేవలు అందించాలని, ఎయిమ్స్ ఉన్న తరువాత ఎవ్వరూ కూడా హైదరాబాదు వెళ్లని విధంగా సేవలు మెరుగుపరచుకోవాలని సూచించారు. ఎయిమ్స్ వద్ద బస్సులు ఆగే విధంగా బస్టాప్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.భువనగిరి కోటకింద నుండి కోట పైవరకు మొదటి ప్యాకేజీ కింద శాంక్షన్ అయిన రూ.56 కోట్లతో టెండర్ పనులు ప్రారంభించాలని తెలిపారు. నిరుద్యోగులకు సరైన ఉపాధి అవకాశాలు కలిగేలా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ నైపుణ్య శిక్షణను పెంచాలనిన్నారు.సమగ్ర శిశు పథకం క్రింద నడుస్తున్న అంగన్వాడీలకు స్వంత భవనాలు లేని వివరాలను అందించాలని, భవనాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామీణాభివృద్ధి సంస్థ గురించి మాట్లాడుతూ.. ఉపాధి పనులలో అరులైన వారికి పని కల్పించాలని, అలాగే గ్రామాలలో చెరువుల పూడికతీత, ఫారం పాండ్స్, కాలువలలో పూడికతీత, చేపల చెరువులు, పండ్ల తోటల పెంపకం, వ్యక్తిగత భూములలో భూమి అభివృద్ధి పనులు, కందకాల పనులు చేపట్టాలని, గ్రామాల అవసరాల పనులు పూర్తి చేయాలని సూచించారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గురువారం జరిగిన రైతు రుణమాఫీ చరిత్రాత్మకంగా నిలుస్తుందని, 31 వేల కోట్లతో 2 లక్షల రుణ మాఫీ ఎక్కడా జరుగలేదని, రాష్ట్రంలో పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు. కేంద్ర రాష్ట్రాల ఆధ్వర్యంలో జరిగే పనులు, నిధులు, వాటి ప్రయోజనాలు ప్రజలకు తెలియాలన్నారు.సాగునీరు సంబంధించి ధర్మారెడ్డి, బునియాదిగాని కాలువ, పిన్నాయిపల్లి పనులు ఈ బడ్జెట్‌లోనే పెట్టే విధంగా కృషి చేస్తానని, దాదాపు 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి రెండు సంవత్సరాలలో కాలువల పనులు పూర్తి చేస్తామని తెలిపారు. బస్వాపూర్ మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం పెరగాలని, రైతాంగం అవసరం తెలుసుకొని, రైతాంగం మేలు కోరి రాష్ట్ర ముఖ్యమంత్రి 2 లక్షల రుణ మాఫీ ప్రకటించి నిన్న మొదటి విడుతగా 6098 కోట్లతో ఒక లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశారన్నారు.కలెక్టరు హనుమంత్ కే జెండగే మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అందరికి అవగాహన ఉండాలన్నారు.జిల్లాలో లేని, జిల్లాకు అవసరమైన పథకాలు గుర్తించి వాటి కార్యాచరణకు వివరాలు అందించాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల వివరాలను ఎంపీకి అందించాలని, వారు పనుల పురోగతిని ఇంకా ముందుకు తీసుకెళ్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎంఎ కృష్ణన్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, మున్సిపల్‌చైర్మెన్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కనిపించని పల్లె వెలుగు బస్సులు

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ డిపో నుండి చింతపల్లి మాల్ వరకు కనిపించని పల్లె వెలుగు బస్సులు ఎటు పోయాయని, అసలు నడుపుతున్నారా నడపడం లేదా... అని బీజేపీ రాష్ట్ర నాయకులు ధరణిపతి రమణ రావు అన్నారు. శుక్రవారం వారు చింతపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయాన్ని దర్శించుకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ దేవరకొండ నుండి కేవలం ఉదయం ఎనిమిది గంటలకు సంతోషనగర్ వరకు మాత్రమే పల్లె వెలుగు బస్సు వెళుతుందని, అది తిరిగి 12 గంటలకు మల్లేపల్లి వరకు వచ్చి హైదరాబాద్ పోయి తిరిగి డిపో చేరుకుంటుందని దీనితో ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎక్కువ మొత్తంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రమే ఉన్నాయని దీంతో దగ్గర స్టేజిలో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుకున్నారన్నారు. దేవరకొండ నుండి సాయంత్రం ఏడు గంటలకు మాల్ వరకు ఒక ఆర్డినరీ బస్సు ఏర్పాటు చేయాలని ప్రజలు గతంలో కోరినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్ సర్వీసింగ్ ఏర్పాటు చేయాలని కోరుచున్నారు. ఈ విషయంపై రీజినల్ మేనేజర్ నల్గొండ, దేవరకొండ డిఎం లకు ఫోను ద్వారా విజ్ఞప్తి చేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చింతపల్లి

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కురుమేడు, చింతపల్లి, మాల్ గ్రామాలలో శుక్రవారం ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులకు శిక్షణపూర్తిచేసిన వారికి ప్రభుత్వ గుర్తింపునిస్తూ, శిక్షణ పొందని వారికి కూడా శిక్షణఇచ్చి గుర్తింపు పత్రాలను ఇస్తావని ముఖ్య మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు ఎండి ఖలీల్, మండల అధ్యక్షులు సైదులు మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను గుర్తించి వారి కష్టాలను తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఇ. సైదులు, ప్రధాన కార్యదర్శి ఎం.జగదీశ్వర్, ఇ.సి. మెంబర్ ఎం .ఏ. ఖలీల్, గౌరవ సలహాదారులు ఎస్ ఎస్.చారి, నాగార్జునాచారి, ప్రధాన కార్యదర్శులు ఎన్, చందు, ఎం. అరుణ్ కుమార్, రవి, గౌరవ అధ్యక్షులు ఎండి. నిజాముద్దీన్, వెంకటయ్య,కార్య వర్గ సభ్యులు: ఎన్. బాల కృష్ణ, కె. నవీన్ చారి,పి. శివ. బి.జంగయ్య, నర్సింహ్మరాజు,ఎస్. సైదలు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గ్రూప్ 2,3 ఆస్పరెంట్స్ గ్రూప్-2 వాయిదా వేయాలని డిమాండ్‌తో హైదరాబాదులో సత్యాగ్రహ దీక్ష చేస్తున్న సందర్భంగా పీడీఎస్‌యూ- పీవైఎల్ సంఘాలు ఆ కార్యక్రమంలో లేనప్పటికీ శుక్రవారం జిల్లా వ్యాప్తంగా తెల్లవారుజామున వివిధ విద్యార్థి, యువజన సంఘాల నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు పిలుపునిచ్చినా తమకు సంబంధం లేని కార్యక్రమాలలో కూడా తమను అరెస్టు చేయడం తమ రోజువారి కార్యకలాపాలకు, వ్యక్తిగత స్వేచ్ఛకు పోలీసులు భంగం కలిగించినట్లే అవుతుందని అన్నారు. భవిష్యత్తులో ఇట్లాంటి ప్రియువెంట్ అరెస్టులో ప్రభుత్వం పునఆలోచన చేయాలి అని అన్నారు. లేకుంటే తమ కార్యచరణ దానికి అనుగుణంగా ఉంటుందని తెలియజేశారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

బీఆర్.అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, అలాంటి నాయకుని ఫొటోని కరెన్సీ నోట్లపై ముద్రించే విధంగా, పార్లమెంటులో మాట్లాడాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి భువనగిరిలో శుక్రవారం కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశరామ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన, ఆర్బీఐపై ఉందన్నారు. ఈ అంశంపై పార్లమెంట్‌లో మాట్లాడతానని తెలిపారు. ఈనెల 29,30,31వతేదీలలో ఢిల్లీ జంతర్‌మంతర్‌లో జరిగే 'మహాధర్నాకు'హాజరవుతానని ఎం పీ హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సాధన సమితి జిల్లా చైర్మెన్ కొడారి వెంకటేష్, గౌరవాధ్యక్షులు బట్టురామచంద్రయ్య, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, తెలంగాణ దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్, నాయకులు నల్లకృష్ణ, కుడుదుల సత్యనారాయణ ఉన్నారు.

'దడువాయిల సమస్యలను పరిష్కరించాలి'

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

దడువాయిలను 4వతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, వ్యవసాయ మార్కెట్లను షెడ్యూల్ జాబితాలో చేర్చాలని, సాధారణ మరణానికి కూడా దడవాయి కార్మికులకు భీమా 5లక్షలు ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ, దడవాయి యూనియన్ అధ్యక్షులు నూకల మధుసూదన్ రెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట మార్కెట్ దడవాయి యూనియన్ జనరల్ బాడీ సమావేశం దడవాయి యూనియన్ అధ్యక్షులు నూకల.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతనమార్కెట్‌లోని దడవాయి ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ కేంద్రంలో దాన్యం తూకంకు దడవాయిలకు అవకాశం ఇవ్వాలని, ప్రావీడెంట్ ఫండ్, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కార్మికులకు ఆగష్టు 15నాటికి యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి ఎలూగురి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేగట్టి. సందీప్, కోశాధికారి శ్రీనివాస్ యూనియన్ నాయకులు కందుల. రాఘవులు, భూపతి, శంబు లింగం,ఇమామ్, నాగేందర్, లింగస్వామి, వెంకటరత్నం, రాజు, సందు. శ్రీను, మాధంశెట్టి,శ్రీను, ఎస్.కె రఫీ, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధనకు ఆగస్ట్ 9న చలోఢిల్లీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



వర్గీకరణ సాధనకై ఆగస్ట్ నెల 9న హలో మాదిగ చలోఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని, ఏబీసీడీ వర్గీకరణ ఎమ్మార్పీఎస్ లక్ష్యమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణం లక్కీఫంక్షన్‌హాల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కార్యకర్తల సదస్సు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. దేశంలో మాదిగ మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్ ఏబీసీడీ వర్గీకరణ అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 30 ఏండ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.పదేండ్ల కింద కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారానికి వస్తే వంద రోజులలో ఏబీసీడీ వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి మాదిగలను మోసం చేసిందని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి వర్గీకరణ అంశాన్ని మాట్లాడకుండా మోసం చేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉంటున్నారని జాతి వెనుకంజలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నిర్మాణానికై ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ సాధనకై వచ్చేనెల 9న హలో మాదిగ-చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సంద్ర పల్లి వెంకటయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, మేధావుల ఫోరం డాక్టర్ రాజమౌళి, డాక్టర్ మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల గెలువయ్య, ఏ దాసి మోహన్ మంచాల యాదగిరి బోట్ల శంకర్, క్యాసగల్ల రమేష్, బూసి మహేష్, బొట్ల శీను, భైరపాక నాగరాజు, సంఫీ స్వామి, రంగాపురం స్వామి, వడ్లకొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగ, వ్యక్తిత్వ వికాస తరగతులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అనంతారంలో శుక్రవారం ప్రొఫెసర్ టి.వెంకట రాజయ్య అంతర్జాతీయ యోగా మాస్టర్ మరియు తెలంగాణ హైకోర్టు అడ్వకేట్‌లు విద్యార్థులకు యోగా మరియు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వేముల బాలరాజు అధ్యక్షత వహించారు. యోగ అవగాహనా తరగతిలో భాగంగా విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెంపొందించుకొనుటకు కావలసిన సప్త ప్రాణయామం, శిరో ప్రాణయామం, హృదయ ప్రాణయామం మొదలగు వివిధ రకాల యోగా పద్ధతులను విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు నేర్పించారు. యోగ వలన విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెంపొందించుకోవచ్చునని వివిధ రకాల వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చునని కావున ప్రతిరోజు ప్రాణాయామ పద్ధతులను అవలంబించాలని అంతర్జాతీయ యోగా ట్రైనర్ ఆచార్య టి.వెంకట రాజయ్య విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ డాక్టర్ ముత్తయ్య మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యను చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.12 వేల విలువైన బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఇన్చార్జి ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ చదివిన పాఠశాలను, ఉపాధ్యాయులను గుర్తుంచుకొని పాఠశాలకు తమ వంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన పూర్వ పాఠశాల విద్యార్థులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణప్రసాద్, రషియా, విద్యార్థులు నాగేంద్రబాబు, గులాం, హుస్సేన్, కర్నాటి సైదులు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు రుణమాఫీ అమలు చేయాలి : సీపీఐ

నవతెలంగాణ-డిండి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకము అర్హులైన ప్రతి రైతుకు అమలుచేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విధ్యాసాగర్ అధ్యక్షతన జరిగిన డిండి శాఖా సమావేశమునకు ఆయన ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం గృహజ్యోతి పథకము పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. డిండి కమ్యూనిస్టుపార్టీ శాఖ బలోపేతానికి అందరు కృషిచేయాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం.డి.మైనొద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్‌రెడ్డి, బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు హన్మాండ్ల కేశవులు, ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల నవీన్, పట్టణ కార్యదర్శి దుబ్బ లక్ష్మారెడ్డి, గోవర్ధన్, సలీం, బి.లింగమయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో మహిళా సుఖ ప్రసవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో నివసిస్తున్న నిండు గర్భిణి ప్రసవం కోసం బోనగిరి జిల్లా ఆస్పత్రికి ఉదయం 5:30 సమయంలో రావడం జరిగింది మూడో కాన్పు కోసం శాంతి అనే నిండు గర్భిణీ ఆస్పత్రికి రాగానే పరీక్షించిన వైద్యులు రక్తహీనత ఉన్నదని చెప్పి గాంధీ హాస్పిటల్‌కి వెళ్లాలని సూచించారు పేషంట్ యొక్క బంధువులకు భువనగిరి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి వెంటనే వెళ్లాలని సూచించడం జరిగింది తక్షణమే అక్కడ చేరుకున్న 108 సిబ్బందిని అంబులెన్స్‌లోకి తీసుకొని గాంధీ హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో కేవలం 5 కిలోమీటర్లు ప్రయాణించగానే పగిడిపల్లి దగ్గరికి రాగానే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని అక్కడే ఆపి 108 అంబులెన్స్ లోనే మహిళకు సుఖ ప్రసవం చేశారు. మూడవ కాన్పులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది మెరుగైన చికిత్స కోసం మళ్లీ జిల్లా ఆస్పత్రికి తరలించడం జరిగిందని, తల్లి బిడ్డా క్షేమంగా ఉన్నట్టు తెలిపారు. సమయస్ఫూర్తితో అంబులెన్స్‌లో కాన్పు నిర్వహించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు. కాగా అంతకుముందు వైద్యులు హాస్పిటల్‌లో కాన్పు నిర్వహించినందుకు ఆవేదన వ్యక్తం చేశారు.

21న ఆటో, మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

స్థానిక ఆత్మకూర్‌ఎస్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఐదవ మహాసభల ఈనెల 21న ఇల్లెందులో జరిగే వాటిని జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులు 25 లక్షల పైగానే ఉంటారు. వీరంతా లారీ, డీసీఎం క్యాబ్, తుఫాన్. మినీ వ్యాన్,జీపు,కారు,గూడ్స్ ట్రాన్స్పోర్ట్, ఆయిల్ ట్యాంకర్, అంబులెన్స్, ఆటో డ్రైవర్స్ తదితర కేటగిరిలో కార్మికులుగా కొనసాగిస్తున్నారన్నారు. మోటార్ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. మరోపక్క ఆర్టీఏ, ట్రాఫిక్,సివిల్ పోలీస్ అధికారులు బండికి పెట్నెస్ పేపర్లు లోని అనేక కారణాల చేత వేలకు వేలు పెనాల్టీ వేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉన్న రవాణా రంగాన్ని కార్మికులను చిన్నచూపు గురి చేయడం,మోటరు రంగా కార్మికులను కొత్త చట్టాలతో వేధింపులకు శిక్షలకు గురిచేసి, మానసికంగా ఆర్థికంగా సమాజంగా ఇబ్బందులకు గురి చేయడం బీజేపీ మోడీ ప్రభుత్వానికి ఒక అలవాటుగా మారింది 29 కార్మిక చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు భోగిని నాగయ్య, చిత్తలూరి వెంకన్న, గిలకత్తుల సుధాకర్,యాతాకుల వెంకన్న,రామ్ సేటు,సంతోష్,బద్రి తదితరులు పాల్గొన్నారు.

సబ్ పోస్ట్‌మాస్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సబ్ పోస్ట్ మాస్టర్ ధారావత్ చందులాల్ నాయక్‌ను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగులు సీనియర్ ఏబిపిఎం చలిగంటి పుల్లారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోస్ట్మాస్టర్లు, పిఏలు ప్రతాప్ సింగ్, ఖాజావలి, రాంరెడ్డి, సిరాజుద్దీన్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు చంద్రయ్య, తిరపయ్య, బలరాం, సంజీవ్, శ్రీయాంక ,రాంబాబు, తేజ్, రమ్య, అంజయ్య, ఏబీపీఎంలు శ్రీను నాయక్, సైదులు, వనజ, కవి శ్రీలేఖ, సంధ్య శ్రీనివాస్, పాల్గొన్నారు.

గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడికి బయలుదేరిన గిరిజన సంఘం నాయకులను చివ్వెంల మండల పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రూప్ 1, 2 పోస్టులను 1:100 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ సంఘాల పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరిన తమను ముందస్తు అరెస్టులు చేయడం ఖండిస్తున్నామని గ్రూప్-1 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా ప్రెసిడెంట్ నాగేందర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.